1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 6 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 06 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/–ఒంగోలు

VOLUME : 03 ISSUE : 6 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 06 January 2026 PAGES : 8 PRICE : 3/-

# మాతృభాషను మర్చిపోతే మనల్ని మనం కోల్పోయినట్లే

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 05)




మాతృభాష మన మూలాలకు సంకేతమని ఏపీ సీఎం చంద్రబాబు (జష్ట్రుఅనతీఖుఝఎబ) అన్నారు. ఆంగ్లం అవసరమే కానీ.. మాతృభాషను మరిచిపోతే మనల్ని మనమే కోల్పోయినట్లు అవుతుందని చెప్పారు. గుంటూరులో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభల్లో సీఎం మాట్లాడారు. "సంక్రాంతి కంటే ముందు వచ్చిన పండుగ ఇది. తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన ఎన్టీఆర్ పేరును ఈ వేదికకు పెట్టడం సంతోషదాయకం. దేశంలోనే తెలుగు భాషకు ఘనమైన చరిత్ర ఉంది. వందలాది భాషలు ఉన్నా.. మన దేశంలో కేవలం 6 భాషలకే ప్రాచీన హోదా లభించింది. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత దేశంలో ఎక్కువగా మాట్లాడే భాష తెలుగు. ప్రపంచం మొత్తంలో సుమారు 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారు. ఈ మహాసభలకు దాదాపు 40 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. ఇలాంటి సభలు తెలుగు భాష పరిరక్షణకు ఉపయోగపడతాయి. గిడుగు వెంకట రామ్మూర్తిని తెలుగు జాతి ఎప్పటికీ మరవలేదు. నేను తెలుగువాణ్ణి.. నాది తెలుగుదేశం అని చాటిచెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. టెక్నాలజీతో భాషను సులువుగా కాపాడుకోవచ్చు. కొత్త యాప్లు వచ్చాయి.. తెలుగులో మాట్లాడితే అదే భాషలో సమాధానమిస్తాయి. టైప్ చేయడానికి తెలియనివాళ్లు కూడా టెక్నాలజీ ఉపయోగించుకునే పరిస్థితి వస్తుంది. పొట్టి శ్రీరాములు పేరుతో 1985లోనే తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఎన్టీఆర్ తీసుకొచ్చారు. విభజన తర్వాత రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం"అని చంద్రబాబు అన్నారు.

**ఎప్పుడూ అడ్డు చెప్పలేదు..** గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, గోదావరి నీళ్లు వాడుకుంటే తాను ఎప్పుడూ అడ్డు చెప్పలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. "విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినప్పుడు గోదావరిపై ఎన్ని కట్టినా ఫర్వాలేదనుకున్నా. గోదావరిపై ఎన్ని ప్రాజెక్టులు కట్టినా మనకు నీళ్లు వస్తాయని అనుకున్నా. గడిచిన 40 ఏళ్లుగా 3వేల టీఎంసీలు గోదావరి నుంచి సముద్రంలోకి పోతున్నాయి. గతేడాది గోదావరి, కృష్ణాలోని వేల టీఎంసీలు సముద్రంలోకి వెళ్లాయి. పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. కృష్ణా – గోదావరి నదుల అనుసంధానం జరుగుతుంది. గంగా – కావేరి కలవాలి.. దేశంలో నీటి సమస్య పోవాలి" అని చంద్రబాబు తెలిపారు.

# పీవోకేను భారత్లో విలీనం చేయాలి బ్రిటన్ ఎంపీ



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 05)

జమ్మూ కశ్మీర్పై బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్మన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకే సహా జమ్మూకశ్మీర్ మొత్తాన్ని భారత్లో విలీనం చేయాలని భారత ప్రభుత్వానికి సూచించారు. కశ్మీర్ను పాక్ ఆక్రమించడాన్ని తాను గతంలోనూ వ్యతిరేకించానని.. ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటానన్నారు. ఆర్టికల్ 370 రద్దును ఇప్పుడు కాకుండా 1992లో కశ్మీరీ పండితుల వలసల కన్నా ముందే చేపట్టాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జైపుర్లో జరిగిన హైటీ కార్యక్రమంలో బ్రిటన్ ఎంపీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అక్రమంగా ఆక్రమించడమే కాకుండా.. పీవోకే ప్రాంతంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విస్తరిస్తుండం సరైన చర్య కాదని బాబ్ బ్లాక్మన్ అన్నారు. జమ్మూ కశ్మీర్ మొత్తాన్ని భారత్లో విలీనం చేసుకోవాలని తాను అనేకసార్లు సూచించినట్లు తెలిపారు. గతేడాది పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. కొన్నేళ్లుగా జమ్మూ కశ్మీర్లో పరిస్థితులు మెరుగుపడుతుండడంతో అక్కడ శాంతి నెలకొందని తాను భావించానని.. కానీ పహల్గాం దాడితో ఉగ్ర సమస్య మళ్లీ వెలుగులోకి వచ్చిందన్నారు. భారత సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని విస్తరిస్తే ఇరుదేశాల మధ్య కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు గురయ్యే అవకాశం ఉంటుందని.. పాక్ను హెచ్చరించారు.

# లాలూ పిటిషన్పై సీబీఐకి దిల్లీ హైకోర్టు నోటీసులు



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 05)

ఐఆర్సీటీసీ కుంభకోణం కేసులో ఆర్జేడీ నాయకుడు లాలూ ప్రసాద్ యాదవ్ దాఖలు చేసిన పిటిషన్పై దిల్లీ హైకోర్టు సోమవారం విచారణ జరిపింది. ప్రస్తుత దశలో ఈ కేసు దర్యాప్తుపై స్టే విధించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే, లాలూ వాదనపై సీబీఐ వివరణ లేకుండా విచారణలో ముందుకెళ్లలేమని పేర్కొంది. ఈ క్రమంలోనే లాలూ పిటిషన్పై సమగ్ర వివరణ ఇవ్వాలని సీబీఐకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అనంతరం దీనిపై –మిగతా 2లో

# తెలుగువారు అయ్యుండి.. తెలుగు మాట్లాడకపోతే లోపం ఉన్నట్లే: వెంకయ్యనాయుడు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 05)

రామాయణ కాలంలోనూ తెలుగు భాష ఉందని ఇటీవల కొన్ని ఆధారాలను గుర్తించారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. గుంటూరులో మూడో తెలుగు మహాసభల్లో ఆయన




పాల్గొన్నారు. గొప్పవారంతా తమ మాతృభాషలో చదువుకొనే ఉన్నత స్థానాలకు చేరుకున్నారని వెంకయ్యనాయుడు తెలిపారు. తెలుగు భాష సజీవంగా ఉంచేందుకు ఎంతో మంది కృషి చేశారని కొనియాడారు."నన్నయ్య, తిక్కన్న, వేమన, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి, ఉన్నవ లక్ష్మనారాయణ, సురవరం ప్రతాపరెడ్డి, ఎన్టీ రామారావు, రామోజీరావు.. ఇలా చాలా –మిగతా 2లో

# తమిళనాడు, పశ్చిమబెంగాల్లో ఎన్డీయేదే విజయం



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 05)

తమిళనాడు, పశ్చిమ బెంగాల్లలో ఈ ఏడాది జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయేదే విజయమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడులోని పుదుకోట్టై జిల్లా పల్లత్తివయల్ ప్రాంతంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అవినీతికి మారుపేరుగా మారిందని, ఇక్కడి మంత్రులపై అవినీతి కేసులున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్నా 20 శాతం కమీషన్ డీఎంకే నేతలకు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. మరోవైపు మహిళలకు భద్రత లేదని, ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉద్యోగులు, నర్సులు వీధుల్లోకి వచ్చి తమ డిమాండ్ల కోసం పోరాడే పరిస్థితి నెలకొందని విమర్శించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తమిళ భాషాభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేస్తోందని పేర్కొన్నారు.

# వీసీలు కేవలం పరిపాలన అధిపతులు కాదు




వీసీలు సంస్కరణల రాయబారులుగా పనిచేయాలన్న లోకేశ్

జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో యూనివర్సిటీలదే కీలకపాత్ర అని వెల్లడి

పాఠ్యాంశాలు, పరిశ్రమల అవసరాల మధ్య అంతరం తగ్గాలని వ్యాఖ్యలు

బోధన, ఉపాధి, పరిశోధనలపై వీసీలకు 5 కీలక సూచనలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 05)

వైస్ ఛాన్సలర్లు (వీసీలు) కేవలం పరిపాలన అధిపతులుగా మిగిలిపోకూడదని, విద్యారంగాన్ని నడిపించే నాయకులుగా, సంస్కరణల రాయబారులుగా పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. జ్ఞాన ఆధారిత సమాజాన్ని నిర్మించడంలో విశ్వవిద్యాలయాల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం అమరావతిలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన పబ్లిక్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల సమీక్ష సమావేశంలో లోకేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

తన పాదయాత్రలో ఎంతో మంది యువతను కలిశానని, సర్టిఫికెట్లు చేతిలో ఉన్నా ఉద్యోగాలు లేక గందరగోళంలో ఉన్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే సవాళ్లతో కూడిన విద్యాశాఖను తీసుకున్నానని తెలిపారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యలో ప్రధానంగా ఐదు అంశాలపై దృష్టి సారించాలని వీసీలకు దిశానిర్దేశం చేశారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకురావాలని, విద్యార్థులకు ఇంటర్న్షిప్లు, ప్లేస్మెంట్లు పెంచి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని సూచించారు. –మిగతా 2లో

# జగన్ను ఇలాగే వదిలేస్తే.. ఆ ఘనతా మాదే అంటారు: సోమిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 05)

భోగాపురం విమానాశ్రయంపై వైకాపా అధ్యక్షుడు జగన్ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని తెదేపా సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి హితవు పలికారు. ఎర్రబస్సు రాని ఊళ్లకు ఎయిర్బస్సు ఎందుకని ఉత్తరాంధ్రను నాడు హేళన చేసిన జగన్.. నేడు కనీస నైతికత లేకుండా చెబుతున్న డైలాగులు వెగటు పుట్టిస్తున్నాయన్నారు. ఆయన్ను –మిగతా 2లో

# 'భోగాపురం'పై నిస్సిగ్గుగా జగన్ అబద్ధాలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 05)

భోగాపురం విమానాశ్రయాన్ని తానే నిర్మించినట్లు మాజీ సీఎం జగన్ నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్నారని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు హడావుడిగా కొబ్బరికాయ కొట్టడం తప్పితే ఇంకేమీ చేయని జగన్.. ఇప్పుడు చంద్రబాబు కష్టంతో



సాధించుకున్న క్రెడిట్ను దోచుకోవడానికి తన బరితెగింపుతనాన్ని మరోసారి బయటపెట్టుకున్నారని మండిపడ్డారు. ఆయన ఆదివారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు."భోగాపురం వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలని ప్రణాళిక రచించి, అందుకుతగ్గ భూసేకరణను చంద్రబాబు పూర్తిచేస్తే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కోర్టు కేసులు, వివాదాలు సృష్టించి ఆ ప్రాజెక్టును మూలన పడేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు –మిగతా 2లో

# నీటిహక్కులపై రాజీ లేదు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 05)

రాయలసీమ ఎత్తిపోతల పథకం (లిఫ్ట్) నిలిచిపోవడానికి కారణం వైకాపా అధినేత జగన్మోహన్రెడ్డేనని.. ఆయన రాయలసీమ ద్రోహిగా మిగిలిపోతారని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత ధ్వజమెత్తారు. చంద్రబాబును బూచిగా చూపి రాజకీయ ఉనికి చాటుకోవడం తెలంగాణలోని




అధికార, విపక్షలకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ నీటి ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

ఆమె విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ 'ఎలాంటి అనుమతులూ లేకున్నా.. 2020లో రాయల సీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం చేపడుతున్నామని అప్పటి వైకాపా ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటించింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేయడంతో కేంద్రంతో పాటు జాతీయ –మిగతా 2లో

# రెవెన్యూ క్లినిక్ లు సమర్థంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్







**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 5)** రెవెన్యూ క్లినిక్‌లు సమర్థంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించామని కలెక్టర్ ప్రకటించారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ శిబిరాలను కలెక్టర్ సోమవారం పరిశీలించారు. రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి వస్తున్న అర్జీలను క్షణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్‌లపై ఆర్డీఓలు ప్రతి సోమవారం ఒక్కొక్క గ్రామానికి వెళ్లాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని క్షత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అనంతరం రెవెన్యూ క్లినిక్‌లలో ఏర్పాటుచేసిన నాలుగు శిబిరాలను ఆయన పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉంచిన రెవెన్యూ దస్త్రాలు, వాటి పరిష్కారం ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సమస్యలు పూర్తిగా పరిష్కరించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లాలోని ప్రజలంతా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్ఆర్‌సి ఉప కలెక్టర్ లవన్న, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# న్యాయ వ్యవస్థది సమాజ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర

### ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మాజీ చైర్మన్ గంటా రామారావు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 5)** న్యాయవాద వృత్తి సమాజంలో ఎంతో ప్రాధాన్యత ఉన్న, సమాజ మార్పుకు దోహదపడే ఒక గొప్ప వృత్తి అని అలానే న్యాయ వ్యవస్థ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర అని మాజీ బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు అన్నారు. త్వరలో జరగబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సందర్భంగా రాష్ట్ర తెలుగుయువత నాయకుడు న్యాయవాది కాటూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పొదిలి న్యాయవాదులతో ఆయన సమావేశం అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ న్యాయవాదుల హక్కులను కాపాడేవారికి తొలిప్రాధాన్యత ఇవ్వాలని, అలాంటి వారినే బార్ కౌన్సిల్ మెంబెర్స్‌గా ఎన్నుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పొదిలి బార్ కౌన్సిల్ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొదిలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిషోర్ బాబు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ షబ్బీర్, సీనియర్ న్యాయవాదులు స్వర్ణ వెంకటేశ్వర్లు, శ్రీను, నాగరాజు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు

# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

### ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)** పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు తెలిపారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 19 మందికి 11 లక్షల 78 వేల 711 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఒంగోలులోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం దామచర్ల మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో 8కోట్ల 82 లక్షల 42 వేల 936 రూపాయిల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు సకాలంలో అందక ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. తమ ప్రభుత్వం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న పేదలకు ఎప్పటికప్పుడు చెక్కులను అందిస్తూ వారికి తోడ్పాటు ఇస్తున్నట్లు జనార్దన్ రావు వివరించారు.

## మొదటి పేజీ తరువాయి

# లాలూ పిటిషన్పై సీబీఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు

తదుపరి విచారణను ఈ నెల 14కు వాయిదా వేసింది. 2004-2009లో లాలూ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఐఆర్సీటీసీ హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టుల కేటాయింపులో అవినీతి జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. ఆ కాంట్రాక్టులను సుజాత హోటల్కు అప్పగించారు. ఆ ఒప్పందానికి బదులుగా లాలూ యాదవ్ ఓ బినామీ కంపెనీ ద్వారా ఖరీదైన ప్రాంతంలో మూడు ఎకరాల భూమిని పొందారని సీబీఐ పేర్కొంది. ఈ వ్యవహారంలో లాలూ, ఆయన భార్య రబ్రీదేవీ, కుమారుడు తేజస్వీ యాదవ్తో పాటు మరో 11 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. దీంతో మోసం, కుట్ర, అవినీతి నిరోధక చట్టం కింద ట్రయల్ కోర్టు లాలూ కుటుంబంపై అభియోగాలు మోపింది. ట్రయల్ కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ లాలూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

# తెలుగువారు అయ్యుండి.. తెలుగు మాట్లాడకపోతే లోపం ఉన్నట్లే: వెంకయ్యనాయుడు

మంది మహనీయులు తెలుగు భాష ఉన్నతి కోసం శ్రమించారు. తెలుగువారు అయ్యుండి తెలుగు మాట్లాడకపోతే ఏదో లోపం ఉన్నట్లే లెక్క. అమ్మ అంటే అంతరాళం నుంచి వస్తుంది. అదే మమ్మీ అంటే నోటి నుంచి మాత్రమే వస్తుంది. మాతృభూమిని, మాతృదేశాన్ని, మాతృమూర్తిని మరచినవారు పరిపూర్ణ మానవుడు కాదు. ఈతరంలో తెలుగు భాష నేర్చుకోవాల్సిన అవసరం లేదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. గుడి, బడి, అమ్మ ఒడిలో మాతృభాషనే మాట్లాడాలి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కూడా మాతృభాషలోనే చదువుకున్నారు. మాతృభాషను మరిచిపోతే శ్వాస పోయినట్టే. తెలుగు భాషను కాపాడుకోవాలంటే తెలుగులో మాట్లాడితే చాలు. తెలుగు భాషాభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు చేసిన త్యాగాన్ని గుర్తించాలి. ఇతర దేశాల్లో సాంకేతిక విద్య, ఇతర విద్యా కోర్సులు వారి మాతృభాషలోనే ఉంటున్నాయి. మన దేశంలోనూ ప్రధాని మోదీ మాతృభాషలోనే సాంకేతిక కోర్సులు అందుబాటులోకి తీసుకురానున్నారు. స్థానిక ప్రభుత్వాలు కూడా మాతృభాషలోనే ఉత్తర్వులు ఇవ్వాలి. తెలుగు రాష్ట్రాల్లో పరిపాలనా భాషగా తెలుగు అమలు చేయాలి. న్యాయస్థానాల్లో తెలుగు భాషను అమలు చేస్తే చాలా బాగుంటుంది" అని వెంకయ్య నాయుడు తెలిపారు.

# జగన్ను ఇలాగే వదిలేస్తే.. ఆ ఘనతా మాదే అంటారు: సోమిరెడ్డి

ఇలాగే వదిలేస్తే దేశానికి స్వాతంత్ర్యం తన తాతే తెచ్చాడని.. పోఖ్రాన్ అణుపరీక్షలు తమ కుటుంబ ఘనతే.. ఆపరేషన్ సిందూర్ వెనుక తన వ్యూహాలు కూడా ఉన్నాయని చెబుతారని ఎద్దేవా చేశారు. ఇలాంటి వారి వల్లే రాజకీయ నేతలపై ప్రజలకు గౌరవం తగ్గిపోతోందని సోమిరెడ్డి విమర్శించారు.

# నీటిహక్కులపై రాజీ లేదు

హరిత ట్రైబ్యునల్ ఎత్తిపోతల నిర్మాణాన్ని అడ్డుకున్నాయి. ఇదే విషయం అప్పట్లో మీడియాలోనూ ప్రచురితమైంది. ఇది ముమ్మాటికీ రాయలసీమకు జగన్ చేసిన ద్రోహమే. ఇప్పుడు దాన్ని మభ్యపెడుతూ.. తెలంగాణ సీఎం పేరుతో తన సొంత మీడియాలో తప్పుడు రాతలు రాయిస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు' అని విమర్శించారు. విషపు రాతలు మానుకోకుంటే ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. 'చంద్రబాబు అపర భగీరథుడు.. రాయలసీమలో సాగు, తాగునీరు అందుతున్నాయంటే చంద్రబాబు తీసుకున్న చర్యలే కారణం. అందుకే కియా సహా అనుబంధ పరిశ్రమలు వచ్చాయి. మరిన్ని సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నారంటే అందుకు కారణం చంద్రబాబే' అని పేర్కొన్నారు.

**అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయినా..**

జగన్ పాలనలో ఒక్క పిల్ల కాలువైనా తవ్వారా అని మంత్రి సవిత నిలదీశారు. 'కొత్త ప్రాజెక్టులు కట్టకపోగా.. ఉన్న వాటి నిర్వహణనూ పట్టించుకోలేదు. జగన్ ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి పలువురు ప్రాణాలు పోయినా పట్టించుకోలేదు' అని ధ్వజమెత్తారు. 'చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం రాజుపేట వద్ద నీటి విడుదల పేరుతో 2024 ఫిబ్రవరి 26న డ్రామాలు ఆడారు. సినిమా సెట్టింగ్ తీరునే గేటు పెట్టి, దాన్ని ఎత్తుతున్నట్లు మీడియా ముందు హడావుడి చేశారు. సాయంత్రానికి అదంతా మోసమని తేలిపోయింది. గేటు వెంట చుక్క నీరు కూడా పారలేదు. మరుసటి రోజే జేసీబీ తెచ్చి గేటు తరలించుకుపోయారు' అని విమర్శించారు.

**వైఎస్ కుటుంబం చేసిందేమీ లేదు**

'రాయలసీమకు మొదటిసారి నీళ్లిచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే. 2016-17లో గాలేరు నగరి ద్వారా గండికోట రిజర్వాయర్ నింపి పులివెందుల పైడిపాలెం ప్రాజెక్టుకు లిఫ్ట్ ద్వారా నీరందించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుంది. అక్కడ నుంచి సీబీఆర్ ప్రాజెక్టు ద్వారా కడపకూ నీరందించాం. 40 ఏళ్లలో వైఎస్ కుటుంబం చేయలేని పనిని చంద్రబాబు చేసి చూపారు' అని సవిత పేర్కొన్నారు. 'ఐదేళ్ల పాలనలో రాయలసీమ రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు కూడా ఇవ్వలేదు, చంద్రబాబు హయాంలోనే రైతులకు సూక్ష్మ సేద్య పరికరాలు అందుతున్నాయి' అని వివరించారు. రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని.. హంద్రీ- నీవా ద్వారా కుప్పం వరకు సాగునీరందించామని తెలిపారు. రాయలసీమ సహా రాష్ట్రంలోని ప్రతి ఎకరానికీ నీరందించడమే చంద్రబాబు సంకల్పమని చెప్పారు.

# 'భోగాపురం'పై నిస్సిగ్గుగా జగన్ అబద్ధాలు

భోగాపురం ఎయిర్‌పోర్టు అవసరమా? చెన్నై, ముంబయి విమానాశ్రయాలకే తక్కువ భూమి ఉన్నప్పుడు ఇక్కడ వేల ఎకరాలెందుకని రైతులను రెచ్చగొట్టి ప్రాజెక్టును అడ్డుకున్నారు. నాడు వద్దన్న నోటితోనే నేడు ఈ ప్రాజెక్టు తన గొప్పతనం అని చెప్పుకోవడానికి సిగ్గనిపించడం లేదా? ఈ విమానాశ్రయానికి చంద్రబాబు శ్రీకారం చుడితే నాటి పౌరవిమానయాన శాఖ మంత్రిగా ఉన్న ఉత్తరాంధ్ర పెద్ద దిక్కు అశోక్ గజపతిరాజు కేంద్రం నుంచి అనుమతులు ఇప్పించారు. మాన్సాస్ ట్రస్ట్ ద్వారా కోట్ల రూపాయల విలువైన 120 ఎకరాల భూమిని ఏవియేషన్ ఎడ్యుసిటీ కోసం దానంగా ఇచ్చి తన మహోన్నత వ్యక్తిత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటికైనా ఇతరుల క్రెడిట్‌ను దోచుకోవాలన్న కుటిలయత్నాలను జగన్ మానేసి, ఉత్తరాంధ్రకు చేసిన అన్యాయానికి ఇప్పటికైనా అక్కడి ప్రజలకు క్షమాపణలు చెప్పాలి" అని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు డిమాండ్ చేశారు.

# వీసీలు కేవలం పరిపాలన అధిపతులు కాదు

ండిగ్రీలు పూర్తిచేసినా ఉద్యోగం రాక మన విద్యార్థులు అమీర్‌పేటలో శిక్షణ పొందితే కానీ ఉద్యోగం సాధించలేకపోతున్నారు. ఇది విద్యార్థుల వైఫల్యం కాదు, మన సంస్థల వైఫల్యంం అని మంత్రి లోకేశ్ అన్నారు. పరిశోధనలు కేవలం ప్రచురణలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రతి వారం విద్యార్థులతో నేరుగా మాట్లాడేందుకు ఃఓపెన్ హౌస్ః నిర్వహించాలని వీసీలను కోరారు. అందరి కృషితో రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను ప్రపంచస్థాయి సంస్థలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు.

**ఉన్నత విద్యలో 5 సవాళ్లు**

ప్రస్తుతం ఉన్నత విద్యారంగం ఐదు ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటోందని మంత్రి లోకేశ్ విశ్లేషించారు.

1. బోధన-అవసరాల మధ్య అంతరం: పరిశ్రమల అవసరాలకు, మనం బోధిస్తున్న పాఠ్యాంశాలకు మధ్య తీవ్ర వ్యత్యాసం ఉంది. దీనివల్ల మన డిగ్రీలకు అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గుతోంది. ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ సైతం ఎప్పటికప్పుడు తమ పాఠ్యాంశాలను పూర్తిగా మారుస్తోందని, మనం కూడా కాలానుగుణంగా సిలబస్‌ను నవీకరించాలని సూచించారు.
2. ఉద్యోగావకాశాలు లేని డిగ్రీలు: ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ వ్యవస్థలు సరిగా లేకపోవడంతో మన డిగ్రీలకు విశ్వసనీయత కొరవడుతోంది. మన వర్సిటీల నుంచి పట్టభద్రులైన విద్యార్థులు ఉద్యోగాలు సాధించలేకపోతుండగా, అమీర్‌పేటలో నాలుగు నెలల శిక్షణతో ఉద్యోగాలు పొందుతున్నారని, ఇది విద్యార్థుల వైఫల్యం కాదని, మన విద్యాసంస్థల వైఫల్యమని స్పష్టం చేశారు.
3. ప్రయోజనం లేని పరిశోధనలు: పరిశోధనలు కేవలం ప్రచురణలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలుగా మారాలి. నీటికొరత, వాతావరణ మార్పులు వంటి సమస్యలకు వర్సిటీలు పరిష్కారాలు చూపాలి.
4. పరిపాలనా భారం: అధ్యాపకులు, వీసీలు బోధన కంటే పరిపాలనపైనే ఎక్కువ సమయం వెచ్చిస్తున్నారు. ఈ పాత పద్ధతులు వీడి, అకడమిక్ ప్రమాణాలపై దృష్టి సారించాలి.
5. విద్యార్థుల అనుభవంలో లోపాలు: విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, మానసిక మద్దతు కొరవడుతోంది. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

**భవిష్యత్ కార్యాచరణ ఇదే**

ఈ సవాళ్లను అధిగమించేందుకు పాత పద్ధతులను విడనాడి, విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షళన చేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు. రాబోయే పదేళ్లలో రానున్న ఉద్యోగాల్లో 80 శాతం ఇప్పటికి తెలియని రంగాల్లోనే ఉంటాయని, అందుకు తగ్గట్టుగా యువతను సిద్ధం చేయాలన్నారు. పరిశ్రమలతో అనుసంధానం పెంచి, ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లను తప్పనిసరి చేయాలన్నారు. వర్సిటీలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌ను వినియోగించుకోవాలని, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇందుకు చక్కటి ఉదాహరణ అని తెలిపారు. ఈ సమావేశంలో హెచ్ఆర్‌డీ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ .మధుమూర్తి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ పాల్గొన్నారు.

# మార్కాపురం జిల్లాలో తొలిసారిగా ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం

### జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

### బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే మా ప్రధాన లక్ష్యం

### కొత్త జిల్లాలో ప్రజల సమస్యలకు మరింత చేరువైన పోలీస్ సేవలు








#### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 48 ఫిర్యాదులు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 5)**

నూతనంగా ఏర్పాటు అయిన మార్కాపురం జిల్లాలో ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు అందించాలనే ఉద్దేశంతో, జిల్లా పోలీస్ కార్యాలయం, మార్కాపురంలో సోమవారం జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించారు. కొత్త జిల్లా ఏర్పాటు అనంతరం మొట్టమొదటి సారిగా ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక వినతులను ఎస్పీ గారు స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు, మహిళల సమస్యలు, ఆర్థిక, భూ వివాదలకు సంబంధించిన పిర్యాదులు, గ్రామస్థాయిలో నెలకొన్న వివిధ సమస్యలను ప్రజలు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదులకు న్యాయం జరిగే విధంగా, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ అన్నారు. అందిన ప్రతి ఒక్క ఫిర్యాదుపై సంబంధిత అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్య తీవ్రతను బట్టి వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని, బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఫిర్యాదు చేయడానికి వచ్చే వృద్ధులు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలనలోకి తీసుకొని, సంఘటన స్థలాలను సందర్శించి చట్టప్రకారం సత్వర న్యాయం అందించాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. కొత్తగా ఏర్పాటు అయిన మార్కాపురం జిల్లాలో ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమాన్ని తొలిసారిగా నిర్వహించడం జరిగింది. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, జిల్లా కేంద్రంలోనే తమ సమస్యలను నేరుగా ఉన్నతాధికారులకు వినిపించే అవకాశం లభించడంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను భయపడకుండా నేరుగా తెలియజేయవచ్చని, ప్రజల విశ్వాసమే పోలీస్ శాఖకు బలమని, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, మార్కాపురం సీఐ సుబ్బారావు, త్రిపురాంతకం సీఐ అసం, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, పొదిలి సీఐ రాజేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు 2026 శిక్షణతో భద్రత సాంకేతికత ద్వారా పరివర్తన





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)**

జాతీయ రహదారి భద్రతా మనోత్సవములలో భాగముగా సోమవారం ఉప రవాణా కమీషనర్ వారి కార్యాలయం నందు లారీ, బస్సు, స్కూల్ బస్సులు, ఆటోరిక్షలు, రవాణా వాహన డ్రైవర్ లు అందరికి హెల్త్ చెక్ అప్, కంటి పరీక్షలు కిమ్స్ హాస్పిటల్, ఒంగోలు వారి సౌజన్యముతో నిర్వహించారు. ఈ హెల్త్ చెకప్ ఉప రవాణా కమిషనర్ అర్ సుశీల ఆధ్వర్యంలో డాక్టర్ విజయలక్ష్మి, ఆప్తమలజిస్ట్, డాక్టర్ రామాంజనేయులు, కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు కూడా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపుగా 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎల్ సురేంద్ర ప్రసాద్, మోటార్ వాహన తనిఖి అధికారి జయ ప్రకాష్, యు ధర్మేంద్ర, బి భాను ప్రకాష్, డి జస్వంత్, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు, పరిపాలన అధికారి ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 5)

రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో తొలి జిల్లాస్థాయి మీకోసం కార్యక్రమం సోమవారం కలెక్టరేట్లో జరిగింది. ఇందులో 350కి పైగా అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అర్జీలలో ఎక్కువగా రెవిన్యూకు సంబంధించినవే ఉన్నాయన్నారు. భూ ఆక్రమణలు, వేరే వారి పేరుతో ఆన్లైన్ చేయటం, అసైన్మెంట్ సమస్యలు, ఇంటి స్థలాలకు సంబంధించిన అర్జీలు ప్రధానంగా ఉన్నాయన్నారు. ఇప్పటివరకు ఉన్న రెవెన్యూ అధికారాలను కింది స్థాయికి ప్రభుత్వం బదలాయించినందున, అంటే జాయింట్ కలెక్టర్ స్థాయిలోని అధికారాలను ఆర్డీవోలకు, డివిజన్ అధికారి స్థాయి అధికారాలను తహసీల్దారులకు ప్రభుత్వం కేటాయించిందన్నారు. మీకోసం కార్యక్రమంలో అర్జీ ఇస్తే సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం ప్రజల్లో ఉన్నందున రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. వచ్చే వారం నుంచి మీకోసం కార్యక్రమంతో పాటు రెవెన్యూ క్లీనిక్ కూడా కలెక్టరేట్లో ఉంటుందని చెప్పారు. మార్కాపురం జిల్లా ఏర్పడటం వలన ప్రజలకు అధికార యంత్రాంగం మరింత చేరువ అయిందన్నారు. ఒంగోలు కలెక్టరేట్లో ఉన్న రికార్డులను కూడా మార్కాపురం తెప్పించి రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, ఇంచార్జ్ సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, జాన్సన్ కూడా కలెక్టర్ తో పాటు అర్జీలు స్వీకరించారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**విస్తృత ఏర్పాట్లు**

మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత కలెక్టరేట్లో మొదటిసారి మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నందున అధికార యంత్రాంగం విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేసింది. ప్రజలకు అవసరమైన అర్జీలు రాసేందుకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక కేంద్రాలను కేటాయించింది. ఈ విషయాలను తెలియజేసేలా అధికారులు ప్రత్యేకంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అనంతరం సంబంధిత శాఖ ఉన్నతాధికారుల వద్దకు వెళ్లేలా అర్జీదారులకు సహాయం చేయటానికి ప్రత్యేక వాలంటీర్లను కూడా అధికారులు ఏర్పాటు చేశారు. తనిఖీలు చేసి అర్జీదారులను సంబంధిత అధికారుల వద్దకు పంపేలా భద్రతాపరంగా పోలీసులు పర్యవేక్షంచారు. ః మీకోసం ః కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో వారికి అవసరమైన టెంట్లు, కుర్చీలు, తాగునీటి సౌకర్యాలను అధికారులు కల్పించారు. ఈ ఏర్పాట్లపై అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాస్థాయి అధికారులు తమకు చేరువ కావడంతో సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయనే విశ్వాసాన్ని అర్జీదారులు వ్యక్తం చేశారు. (తరువాయి 4లో...)

# ప్రభుత్వ భవనాలకు అవసరమైన భూమిని కేటాయించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 5)

జిల్లా కేంద్రం తో పాటుగా రెవిన్యూ డివిజన్ల పరిధిలో వివిధ ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణాల కోసం, భూమిని త్వరగా కేటాయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ నందు జాయింట్ కలెక్టర్ భావన,డి ఆర్ ఓ.జి.గంగాధర్ గౌడ్ లతో కలసి జిల్లా కేంద్రం తో పాటుగా రెవిన్యూ డివిజన్ల పరిధిలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణ, భూమి కేటాయింపులు, నేషనల్ హైవే యన్ హెచ్ 544, ఎన్ హెచ్ 167 ఏ, ఎన్ హెచ్ 16, రైల్వే, ఇరిగేషన్ వంటి అంశాలకు సంబంధించి బాపట్ల, చీరాల, రేపల్లె రెవెన్యూ డివిజన్ల అధికారులు, తహశీల్దార్లు బీసీ ఇన్కమ్ టాక్స్ సైనిక్ సంక్షమం పోలీస్ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్రంతో పాటు రెవిన్యూ డివిజన్ల పరిధిలో వివిధ ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణాలకు అవసరమైన భూమిని త్వరగా కేటాయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టదార్ పాస్‌బుక్స్‌లో ఏమైనా తప్పులు ఉంటే సరిచేసి, తప్పులు లేని పాస్ బుక్స్ పంపిణీ చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూమి ఇవ్వాలని, పనులు జరుగుతున్న జాతీయ, ఆర్అండ్‌బి రహదారుల పనులు పూర్తి చేయాలన్నారు. ఎన్‌హెచ్ఏ-167 ఏ, ఎన్‌హెచ్ ఏ-544జి, ఎన్‌హెచ్ఏ-16, ఎన్‌హెచ్ఏ-216 రహదారులకు భూమి త్వరగా కేటాయించాలన్నారు. (తరువాయి 4లో...)

# పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలకు గౌరవం, గుర్తింపు

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 5)

పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలకు గౌరవం, గుర్తింపు లభిస్తుందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ జిల్లా అభివృద్ధిలోనూ భాగస్వాములు కావాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం మార్కాపురం మండలం తిప్పాయపాలెంలో నిర్వహించిన స్వచ్ఛ సంక్రాంతి - వికసిత్ భారత్ జీ రామ్ జీ గ్రామసభలో స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పడిన అనంతరం నియోజకవర్గస్థాయిలో ముందుగా తమ గ్రామంలోనే గ్రామసభ నిర్వహించేందుకు విచ్చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే, పలువురు జిల్లాస్థాయి అధికారులకు పూలవర్షం కురిపిస్తూ డప్పు వాయిద్యాలతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామసభను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రతపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేలా, వికసిత్ భారత్ - జీ రామ్ జీ చట్టం, కింద గ్రామస్థాయిలో చేపట్టే అభివృద్ధి పనులను తెలియజేసేలా ఈ గ్రామసభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిసరాల శుభ్రతపై ప్రతి నెలా ఒక ప్రత్యేక ఇతివృత్తంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెలలో స్వచ్ఛ సంక్రాంతి పేరుతో విస్తృతస్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిసరాల స్వచ్ఛత, ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ దిశగా అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల మద్దతు, సహకారంతో ప్రత్యేక జిల్లాను సాధించుకున్నామన్నారు. తనకు లభించిన పునర్జన్మను ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా సార్థకం చేసుకుంటానని ప్రకటించారు. ఈ ఏడాదిన్నర కాలంలోనే నియోజకవర్గంలో 119 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మించినట్లు చెప్పారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లాస్థాయి హాస్పిటల్ కు పెంచామన్నారు. గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్యం, రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడం ద్వారా రైతులను కోటేశ్వరులను చేసేలా ప్రభుత్వం చర్యలు (తరువాయి 4లో...)

# రైతన్న కోసమే చంద్రన్న క్యాలెండర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 5)

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వారి కార్యాలయంలో వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన "రైతన్న మీకోసమే చంద్రన్న" 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సోమవారం ఆవిష్కరించారు.



# 2027లో కందుకూరు మున్సిపాలిటీకి ఎన్నికలు

## జనగణన వల్లే ఆలస్యం



**కందుకూరులో మంత్రి ఆకస్మిక పర్యటన**
**కందుకూరు అభివృద్ధిని చూస్తే ముచ్చటేస్తోంది**
**ప్రజలకోసం కష్టపడుతున్న ఇంటూరిని అభినందిస్తున్నా**
**త్వరలోనే మిగిలిన 30 కోట్లు విడుదల**
**రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ**

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 5)

కందుకూరు మున్సిపాలిటీ ఎన్నికలు వచ్చేఏడాది తప్పక జరుగుతాయని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. కందుకూరులో సోమవారం ఆకస్మిక పర్యటనకు వచ్చిన ఆయన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి లేఅవుట్, స్విమ్మింగ్ పూల్, టిడ్కో కాలనీని పరిశీలించారు. అక్కడ నివాసం ఉండే వారితో మాట్లాడారు. ఇళ్ల లోపలికి వెళ్లి చూశారు. అంతకుముందు పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద జరుగుతున్న డివైడర్ పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబర్ 26 వరకు దేశవ్యాప్తంగా జనగణన జరగబోతోంది. అందువల్ల పునర్విభజనకు అవకాశం ఉండదు. ఆ కారణంగా ఏడాది కందుకూరు మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించడం కుదరదు. వచ్చే ఏడాది తప్పకుండా ఎన్నికలు జరుపుతాం. కందుకూరు ఈసారి నాకు కొత్తగా కనిపిస్తోంది. డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ పనులు బాగున్నాయి. వీధులు ముచ్చటగా ఉన్నాయి. నిరంతరం ప్రజల కోసం పరితపిస్తూ, అభివృద్ధిలో దూసుకెళ్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.50 కోట్లలో, ఇప్పటికే రూ.20 కోట్లు విడుదల చేశామన్నారు. మిగిలిన రూ.30 కోట్లు త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. కందుకూరు పట్టణ అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. జిల్లా మారినప్పటికీ, కందుకూరు మాత్రం నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (నుడా) పరిధిలోనే ఉంటుంది. నిధులు కూడా నుడా నుంచే వస్తాయి. స్థానికంగా ఎంఐజీ లేఅవుట్ పనులు (తరువాయి 4లో...)

## పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి

### స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామ పంచాయతీ గ్రామ సభలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)

పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి చేసుకునే బాధ్యత మనదేనని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. సోమవారం మధ్యాహ్నం కొత్తపట్నం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామ పంచాయతీ గ్రామ సభ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్దన్‌రావు మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకునే బాధ్యత మనదే అని, ప్రతి గ్రామానికి కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను తీర్మాణం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, ఎంపీడీఓ, మండల అధికారులు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు, టీడీపీ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 7న మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 5)

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఉంటుందని మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, మండల అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.



# 2027లో కందుకూరు మున్సిపాలిటీకి ఎన్నికలు

## జనగణన వల్లే ఆలస్యం







పెండింగ్ లో ఉండగా, మా ప్రభుత్వం వచ్చాక టెండర్ క్యాన్సిల్ చేసి, మళ్లీ టెండర్లు పిలిచాం. సబ్ డివిజన్ సరిగా చెయ్యకపోవటంవల్ల, ఎంఐజీ లేఅవుట్ మొత్తం దేవాదాయ శాఖ భూమిగా గతంలో నమోదయింది. ఇటీవల ఆ భూమిని నిషేధిత భూముల జాబితాలో నుంచి తొలగించాం. సమస్యలన్నీ పూర్తయ్యాయి కాబట్టి లేఔట్ పనులు త్వరలోనే మొదలవుతాయి. జగన్ ప్రభుత్వం వచ్చేనాటికి రాష్ట్రంలో 7 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోగా, ఐదేళ్లలో కనీసం 50 వేలుకూడా పూర్తి చేయలేకపోయారు. కూటమి ప్రభుత్వంలో ఈ ఏడాది జూన్ నాటికి 163 ప్రాంతాల్లో టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలని నిర్ణయించాం. కందుకూరులోని టిడ్కో కాలనీవాసులు కొన్ని సమస్యలు నా దృష్టికి తెచ్చారు. కాలనీకి వచ్చే రోడ్డు త్వరలో కొత్త రోడ్డుగా మారబోతోంది. ఇప్పటికే టెండర్లు కూడా పూర్తయ్యాయి. కాలనీలో గుడి నిర్మాణానికి 25 లక్షలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. అందుకు ప్రతిపాదన పంపాలని ఎమ్మెల్యే గారికి సూచిస్తున్నాను. తాగునీటి కోసం మరికొన్ని కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నాను. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరులో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందంటే అందుకు మంత్రి నారాయణ సహాయ సహకారాలే కారణం. మున్సిపాలిటీ ఏర్పడిన 40 సంవత్సరాల నుంచి అభివృద్ధి పెద్దగా జరగలేదు. త్వరలో మరో 30 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు జరగబోతున్నాయి. ఎంఐజీ లేఅవుట్ భూమిని, నిషేధిత భూములు జాబితా నుంచి తొలగించడానికి మంత్రి ఎంతో కృషి చేశారు. లేఅవుట్‌ను అభివృద్ధి చేశాక వచ్చే ఆదాయాన్ని, మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయిస్తామని చెప్పటం చాలా సంతోషం అన్నారు. అంతకుముందు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు వచ్చిన మంత్రి నారాయణ కి ఎమ్మెల్యే నాగేశ్వరరావు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ అనూష, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పలువురు నాయకులు మంత్రికి స్వాగతం పలికారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలకు గౌరవం, గుర్తింపు

తీసుకుంటున్నట్లు వివరించారు. స్థానికంగానూ ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు మార్కాపురం జిల్లాలో విస్తారంగా భూములు అందుబాటులో ఉన్నాయన్నారు. సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక జిల్లా కావాలని ఆకాంక్షించామని, అదే స్ఫూర్తితో ఆశయాల సాధనకు ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లించేలా చూడాలని, డిమాండుకు తగినట్లుగా గోకులం షెడ్లు కేటాయించాలని ఎమ్మెల్యే కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. తమ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, భవిష్యత్తు ప్రతిపాదనలను డిపిఓ వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పి.డి. జోసఫ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఈ దిశగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను కలెక్టర్, ఎమ్మెల్యే, గ్రామస్తులు వీక్షంచారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్ బి.కుమారి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.









## రైతన్న కోసమే చంద్రన్న క్యాలెండర్ ఆవిష్కరణ



చైర్మన్ బోనుబోయిన శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి యాదవ్ పాల్గొని ప్రతులను విడుదల చేశారు. అనంతరం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులతో మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సాగు వివరాలు, ప్రభుత్వ పథకాల సమాచారంతో ఈ క్యాలెండర్ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏడి రవికుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, పాలక మండలి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాలకు అవసరమైన భూమిని కేటాయించాలి

అలాగే భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి భూమి సేకరణ చేయాలన్నారు. నల్లమడ కాల్వ ఆధునికీకరణకు భూమి త్వరగా సేకరించాలన్నారు. భారత తీర ప్రాంత భద్రత కేంద్రానికి భూమి కేటాయింపులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఆర్డీఓల పరిధిలో ప్రభుత్వ హిల్, పోరంబోకు భూములను గుర్తించాలని ఆర్డీఒలను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి





# గ్రామ సభలు విస్తృతంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 5)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్-జి రామ్‌జీగా పేరును మార్పు చేసిన నేపథ్యంలో గ్రామ సభలు విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. అక్కడికక్కడే కలెక్టర్ వారికి పరిష్కార మార్గం చెప్పారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని క్షత్రస్థాయిలో విచారించాలని సంబంధిత అధికారులకు పురమాయించారు. ౿వికసిత్ భారత్-జి రామ్ జి పథకంపై రూపొందించిన గోడ పత్రాలు, కరపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చిన విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. 125 రోజులు ఉపాధి కల్పించడమే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. గ్రామసభ వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికతో పథకాన్ని సమర్ధంగా అమలు చేయాల్సి ఉందన్నారు. నిరుపేదలకు మెరుగైన హామీ ఇవ్వడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్ధంగా అమలు చేయాలన్నారు. ఇందు కొరకు గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. పిజిఆర్‌ఎస్‌లో నమోదైన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పిజిఆర్ఎస్ అర్జీలపై సక్రమంగా ఆడిట్ నిర్వహించాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోరాదని సూచించారు. గత నెలలో బాపట్ల జిల్లాలో 1,009 ఈ ఫైల్స్ నమోదయ్యాయన్నారు. మొత్తంగా ఇప్పటివరకు రెవిన్యూశాఖలోనే అత్యధికంగా ఈ ఫైల్స్ వచ్చాయన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ, విద్యుత్ శాఖలో డిసెంబర్ నెల మొత్తం మీద ఒకటి కూడా నమోదు కాకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. ప్రభుత్వ ఉద్యోగులంతా తప్పనిసరిగా ఐజిఓటీలో నైపుణ్య శిక్షణలు పొందాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగు దిద్దడానికే రాష్ట్ర ప్రభుత్వం ఐజిఓటి ద్వారా ఆన్ లైన్ శిక్షణలు ఇస్తుందన్నారు. విధుల నిర్వహణపై సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు నవీకరణ విధానంలో ప్రభుత్వం శిక్షణలిస్తుందన్నారు. ప్రతి ఉద్యోగి విధిగా శిక్షణ పొందాలన్నారు. పంచాయతీశాఖలో ఉద్యోగులు 1.28 లక్షల శిక్షణలు పొందాల్సి ఉండగా పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. విద్యాశాఖలోను 53 వేల శిక్షణలు జరగకపోవడంపై నిలదీశారు. ప్రజలకు సుపరిపాలన అందించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్య తను గుర్తించకపోతే ఎలా పనిచేస్తారని నిలదీశారు. ఎన్నికల ఓటర్ల జాబితా తయారీలో దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. పర్చూరు నియోజకవర్గంలో 350 దరఖాస్తులు పెండింగ్ ఉండడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీరాల నియోజకవర్గంలో నూతనంగా ఓటు హక్కు కొరకు దరఖాస్తులు చేసుకున్న వారి అర్జీలను పెండింగ్ లో ఉంచడం ఏమిటని ఆరా తీశారు. త్వరగా పరిష్కరించాలని సూచించారు. యద్దనపూడి మండలంలో ఫామ్-7 కింద 45 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, కారంచేడు మండలంలో ఫామ్-8 కింద నమోదైన 248 దరఖాస్తులు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి ఆర్వోలు పనిచేయాలని ఆదేశించారు. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు జిల్లాలో పెంచాలన్నారు. ఆర్మీ ఫ్లాగ్ డే, అమరవీరుల కుటుంబాలను గుర్తించుకుని విరాళాలు సేకరణ మరింతగా పెరిగాలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, వీక్షణ సమావేశం ద్వారా ఆర్‌డిఓలు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 5)

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు దేవతి భగవన్నారాయణ జన్మదినోత్సవం పురస్కరించుకొని కడప జిల్లా బద్వేల్ పట్టణంలో వార్త జర్నలిస్టు వల్లంకొండు వెంకట రమణ, మెంట వెంకట నాగేంద్ర, కొంజేటి చంద్రశేఖర్, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం తో పాటు పలువురు విలేకరుల ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలోని అనాధ వృద్ధులకు రకరకాల ఫ్రూట్స్ తినుబండారాలు పంపిణీ కార్యక్రమాలు చేపట్టి అనంతరం అక్కడ ప్రత్యేక కేక్ కట్ చేయించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం సీమాశీక్ 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు డయాలసిస్ పేషెంట్లకు ఫ్రూట్స్ పండ్లు వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్త జర్నలిస్ట్ వల్లంకొండు వెంకటరమణ, ప్రజాశక్తి రిపోర్టర్ మెంట నాగేంద్ర, ఐ ఎన్ బి రిపోర్టర్ కొంజేటి చంద్రశేఖర్, షణ్ముఖ వెలుగు రిపోర్టర్ కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, బాలాజీ గ్రూప్ ఎండి కుప్పం వెంకట సుబ్బారావు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్,పబ్బతి సత్యనారాయణ, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ భూపాలం రాఘవ, సెక్రటరీ చిందుకూరి వెంకటరమణ, ట్రెజరర్ బైసాని సుమంత్ కుమార్, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ చాటకొండ కోటేశ్వరమ్మ, సెక్రటరీ చిప్పగిరి వెంకటసుబ్బమ్మ,ట్రెజరర్ బచ్చు పార్వతమ్మ, ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ అధ్యక్షరాలు కొండపల్లి దేవి,ఆర్యవైశ్య మహిళా మండలి ప్రెసిడెంట్ దేవతి లలిత, ఆర్యవైశ్య మహిళా మండలి మాజీ ప్రెసిడెంట్ చింతకుంట ధనమ్మ,తులసి వరలక్ష్మి, వల్లంకొండ ధనమ్మ, తో పాటు పలువురు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.








## గ్రామీణ ఉపాధికి మెరుగైన హామీ వికసిత్ భారత్ – జి రామ్ జి పథకం

జే రాజ్ కుమార్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 5)

గుర్రపుశాల గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జరిగిన వికసిత్ జి రామ్ జి గ్రామసభ, స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు టెక్నికల్ అసిస్టెంట్ జే రాజ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఇక నుండి వికసిత్ జి రామ్ జి పథకంగా కేంద్ర ప్రభుత్వం పేరు మార్చటం జరిగిందని, అలాగే పని దినాలు 100 నుండి 125 రోజులు పెంచటం జరిగిందని, నిరుద్యోగ భృతి ఇలాంటి ప్రయోజనాలు కల్పించటం జరిగిందని, గ్రామ ప్రజలందరు అవగాహన పెంచుకోవాలని సూచించారు. అలాగే మరొక అంశం అయిన స్వచ్ఛ సంక్రాంతి గురించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చెత్త రహిత గ్రామంగా భవిష్యత్తులో గుర్రపుశాల గ్రామం ఉండే విధంగా ప్రజలందరూ మీ వంతు గ్రామ పంచాయతీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి పల్లె చిన్న దేవయ్య, పంచాయతీ కార్యదర్శి ఎలకా శ్రీనివాసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శేఖర్‌రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ హనుమంతు నాయక్, డిజిటల్ అసిస్టెంట్ భవాని, విలేజ్ ఎనిమల్ అసిస్టెంట్ మజీద్, ఫీల్డ్ అసిస్టెంట్ ముండ్ల దయాకర్, సీనియర్ మేట్ కేశనపల్లి వెంకటేశ్వర్లు, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ యలగాలి వెంకట రామ సుబ్బయ్య, హరిత, కళాకారులు మామిళ్ళ యేసయ్య, ముండ్ల దేవసాయం, తెలుగుదేశంపార్టీ నాయకులు పోక శివయ్య, మామిళ్ళ యేసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ




### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**రైతు సంక్షమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 5)

రైతుల ఆకాంక్షకు అనుగుణంగా రాజముద్రతతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు తెలిపారు. ఈపూరు మండలం వనికుంట గ్రామంలో సోమవారం నిర్వహించిన మీ భూమి – మీ హక్కు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ విప్ జీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే పూర్తయిన గ్రామాల్లో 22 లక్షలకు పైగా రాజముద్ర తో పాస్ పుస్తకాలు ప్రభుత్వం జారీ చేసిందన్నారు. గత వైసిపి పాలనలో రైతుల పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ ఫోటోలు వేసుకున్నారని, చివరికి సర్వే హద్దురాలు సైతం వదల్లేదు అన్నారు. ఫోటోలకి చిహ్నాలకు కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆయన ఎద్దేవా చేశారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులు సరిచేస్తూ కూటమి ప్రభుత్వం భూ యజమానులకు హక్కులు కల్పిస్తున్నారని తెలిపారు. గతంలో భూమి సబ్ డివిజన్ చేసేందుకు 550 రూపాయలు చెల్లించాల్సి ఉందని, నేడు కూటమి ప్రభుత్వ పాలనలో కేవలం 50 రూపాయలతో సబ్ డివిజన్ చేయటం జరుగుతుందని, సీఎం చంద్రబాబు నాయుడు నేత్రత్వంలో రైతు సంక్షమ ప్రభుత్వం సాగుతుందన్నారు. జనవరి 2 నుండి 9వ తేదీ వరకు పాస్ పుస్తకాల పంపిణీ జరుగుతుందన్నారు. రైతు ఆర్థిక ఆదాయం పెంచేందుకు ఉద్యాన పంట సాగును కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తూ అనేక రాయితీ రుణాలు అందిస్తుందన్నారు. రైతులకు అందిస్తున్న సంక్షమ రాయితీలను సద్వినియోగం చేసుకొని రైతు ఆర్థిక ప్రగతి సాధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.




## మర్రి చెట్టు సంఘం గుడి, వీధులు శుభ్రం చేసిన జీవీఎస్ఎం విద్యార్థులు








(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 5)

ఉలవపాడు జివిఎస్ ఎం జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు లో భాగంగా సోమవారం మర్రి చెట్టు సంఘం గుడి, వీధులు శుభ్రం చేయటం జరిగింది. అనంతరం దోమలు వ్యాపించకుండా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లటం జరిగింది. మానవహారం ద్వారా గ్రామస్తులకు ప్రేరణ కల్పించటం జరిగింది. మధ్యాహ్నం నుండి సాంస్కృతిక కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ పివో గారపాటి గోపీ చంద్ ప్రకాష్, అధ్యాపకులు జ్యోతి, రఫీ, గంగాభవాని, సుబ్బాచారి, వెంకటేశ్వర్లు, వల్లూరయ్య, సుభాషిణి, మల్లికార్జున, మాధవరెడ్డి, రాంబాబు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు.... ప్రమాదాల నివారణపై అవగాహన






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)

జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఒంగోలు ట్రాఫిక్ సీఐ జగదీష్ ఒంగోలులోని శ్రీ సరస్వతి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదన్నారు. ట్రిపుల్‌బిరైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని (ఓవర్‌స్పీడ్), మైనర్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మాడిఫైడ్ సైలెన్సర్ (పెద్ద శబ్దాలు వచ్చే సైలెన్సర్‌లను) వాడరాదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, వాహనదారులందరూ ఎంవి యాక్ట్ రూల్స్ పాటించి సురక్షతంగా గమ్యం చేరుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ట్రాఫిక్ రూల్స్, జరిమానాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కరెస్పాండంట్, అధ్యాపకులు, 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోండి

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

### అర్బన్ బ్యాంక్ 21వ బ్రాంచ్‌ను వినుకొండలో ప్రారంభించిన చీఫ్ విప్ జీవి

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 5)



గుంటూరు కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సేవలను వినుకొండ ప్రజలు ఉపయోగించుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జివి ఆంజనేయులు కోరారు. వినుకొండ పట్టణం లాయర్ స్ట్రీట్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన అర్బన్ బ్యాంకు 21వ బ్రాంచ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 70 సంవత్సరాల చరిత్ర ఉందని పట్టణ ప్రాంత ప్రజలకు ఎంతో మెరుగైన సేవలు అందిస్తుందన్నారు. బ్యాంకు చైర్మన్ శ్రీనివాస యాదవ్ బ్యాంకు అభ్యున్నతికి అందించిన సేవలు ఎనలేనిమన్నారు. గత 15 ఏళ్ల క్రితం 8 బ్రాంచ్ లుగా ఉన్న కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సమస్త కు చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస యాదవ్ 10 ఏళ్లలో 21 బ్రాంచ్లను చేసి దినదినాభివృద్ధికి కృషి చేశారన్నారు. 380 కోట్లు టర్నవర్ ఉన్న బ్యాంకు ను చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ 10 ఏళ్లలో 11 కోట్ల టర్న్ వరకు తీసుకువెళ్లటం అభినందనీయమన్నారు. చిన్న మధ్య తరహా వ్యాపారులకు కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సేవలు అందిస్తుందని 15 రోజుల్లోపే లోన్ ప్రక్రియ పూర్తి చేస్తుందన్నారు. చిన్న చిన్న వ్యాపారులు ఆర్థికంగా నిలిచేందుకు బ్యాంకు ఎంతో దోహద వహిస్తుందన్నారు. బ్యాంకులో నగదు డిపాజిట్ చేసుకునేవాడికి అన్ని బ్యాంకులు కంటే 3% అదనంగా రేట్ ఆఫ్ ఇంట్రెస్ట్ ఇవ్వటం, తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్బన్ బ్యాంక్ అందిస్తున్న సేవలను వినుకొండ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ సారథ్యంలో మరో ఆరేళ్లలో 50 బ్రాంచ్ లు ఏర్పాటు చేసే స్థాయికి చేరాలని ఆయన ఆకాంక్షంచారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళి యాదవ్, జనసేన నాయకులు నాగ శ్రీను, కూటమి పార్టీ నాయకులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఎస్టీయు మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దేశానాయక్‌కు అభినందనలు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 5)

రాష్ట్రోపాధ్యాయ ఉపాధ్యాయ సంఘం ఎస్టియు నూతన మార్కాపురం జిల్లా, జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు నందు ఎస్టియు జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో ఎర్రగొండపాలెం మండలంలో పనిచేయుచున్న ఆర్ దేశానాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్ మాలకొండ నాయక్‌ను కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయింది. ఈ సందర్భంగా యర్రగొండపాలెం మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే శామ్యూల్, డి తిరుపతి నాయక్, మండల కార్యవర్గ సభ్యులు జే వెంకటేశ్వర్లు, డి ఆత్మానంద, ప్రభాకర్, ఎస్‌కె కలాం, ఎం మురళి, గోపాల్, జయ వరప్రసాద్, కే అంకన్న, సారథి బి, ఈశ్వరమ్మ, అభినందనలు తెలిపారు.

## మండలంలో గ్రామ సభలు



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జనవరి 5)
మండలంలో సోమవారం గ్రామ సభలు ప్రత్యేక అధికారులు సమక్షంలో నిర్వహించారు. ప్రధానంగా 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపిడిఓ డి ఈశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తప్పనిసరిగా కరెంటు ఏర్పాటు, నీటి సౌకర్యం, నాడెపు పిట్స్ నిర్మాణం చేసుకొనుట, మంచి రంగులు వేయుట, అవసరమయితే ఫెన్సింగ్, కాంపౌండ్ వాల్ ఏర్పాటు, అదే ప్రాంతంలో మంచి టాయ్‌లెట్ నిర్మాణం చేయుట, అక్కడ ఒక మంచి చెత్తను వేయుటకు ఐరన్, ఫైబర్‌తో తయారు చేసినది ఏర్పాటు చేయడం, సంక్రాంతి స్పెషల్ సానిటేషన్ చేయాలన్నారు. ప్లాస్టిక్ సంచులు పైన నిషేధం విధించబడిందన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయరాదన్నారు. ఇవి కాకుండా ప్రభుత్వ జీవోలో ఇచ్చిన అంశాలను తీర్మానం చేయుటపై ఈ గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి శ్రీదేవి, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు బాలాజీరెడ్డి, మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి శ్రీనివాసరెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో బులెన్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతి సృజన, పిఆర్ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, అందరూ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి తహశీల్దార్ జె ప్రభాకరరావు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 5)
రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి వస్తున్న అర్జీలను క్షణ్ణంగా పరిశీలించి పరిష్కరించాటనికి కృషి చేస్తున్నట్లు తహశీల్దార్ జె ప్రభాకరరావు తెలిపారు. సోమవారం మండలంలో జరిగిన పిజీఆర్ఎస్ కార్యక్రమంలో 8అర్జీలు అందినట్లు మండల తహశీల్దార్ జె ప్రభాకకరావు తెలిపారు. ప్రజలు తమ రెవెన్యూ సమస్యలను తమ దృష్టికి తిసుకువస్తే పూర్తిగా పరిష్కరింస్తామని తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రభాకకరావు,తెదేపా మండల అధ్యక్షుడు పోద వీరయ్య, ఇంచార్జి అర్ఐ దానియేలు, విఆర్వో పద్మ, విఅర్వోలు, అర్జీదారులు పాల్గొన్నారు.

## పశ్చిమ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

**శ్రీశైలం, దొనకొండ, కురిచేడును మార్కాపురం జిల్లాలో కలపాలని ప్రభుత్వ పెద్దలను కలుస్తా**

**బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి**




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 5)
వెనుకబడిన పశ్చిమ ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్ష మేరకు మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వానికి బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్న ప్రజల ఆకాంక్షను గత వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని డాక్టర్ ఏలూరి గుర్తుచేశారు.ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు విద్య, ఉపాధి అవకాశాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పెద్దఎత్తున పరిశ్రమలు,పెట్టుబడులు రానున్నాయని, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పడి యువతకు మెరుగైన అవకాశాలు లభిస్తా యని తెలిపారు.పారిశ్రామిక అవకాశాలు అధికంగా ఉన్న దొనకొండ, కురిచేడు, దేశంలోనే ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీశైలం ను మార్కాపురం జిల్లాలో కలపాలని కోరుతూ త్వరలోనే ప్రభుత్వ పెద్దలను కలుస్తానని తెలిపారు. నూతన జిల్లా ఏర్పాటు తో పశ్చిమ ప్రకాశం ప్రాంత అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందన్నారు. వెలిగొండ ప్రాజెక్టును కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా చేస్తామని భరోసా ఇచ్చారు. 2047 వికసిత భారత్ లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. ఎన్నో ఉద్యమాల ఫలితంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు అయిందని, ఇందులో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు అని డాక్టర్ ఏలూరి రామచంద్రరెడ్డి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్‌రెడ్డి, చిన్నయ్య, సతీష్, డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి కృషి మహా ప్రస్థానం...మహాద్భుతం

**స్మశాన వాటికలకు ఆధునిక రూపు**
**22 స్మశానవాటికల అభివృద్ధికి రూ.3.98 కోట్ల అభివృద్ధి పనులకు ఉత్తర్వులు జారీ**
**ఆధునిక హంగులతో మౌలిక వసతులు**

(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జనవరి 5)
పర్చూరు నియోజకవర్గంలో గ్రామీణ ప్రజలకు మహా ప్రస్థానంలో మౌలిక వసతులు మరింత మెరుగుపర్చే దిశగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన నిరంతర కృషికి స్పష్టమైన ఫలితం దక్కింది. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద పర్చూరు నియోజకవర్గంలో 22 స్మశానవాటికల అభివృద్ధి పనుల కోసం రూ.3.98 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ పనులను పూర్తిగా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్మశాన వాటికలు కొత్త రూపును సంతరించుకోనున్నాయి. సకల సౌకర్యాలతో గ్రామాలలో ఉండేలా చర్యలు చేపట్టనున్నారు.

**నాణ్యతతో పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే**

గ్రామీణ ప్రాంతాల్లో అంత్యక్రియలకు కనీస సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన కృషి,ప్రయత్నాల ఫలితంగానే ఈ నిధులు మంజూరయ్యాయి.. ఈ పనుల ద్వారా గ్రామీణ ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగవడంతో పాటు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద ఉపాధి అవకాశాలు కూడా పెరగనున్నాయి.

**మహాద్భుతంగా సౌకర్యాలు....**

స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ఈ నిధులను వినియోగించనున్నారు. ప్రధానంగా దహనవాటిక యూనిట్ (దహన వేదికత),ఓపెన్ వెయిటింగ్ హాల్, శౌచాలయం,స్నానాల గది, లాకర్ గది,గదులు కర్మకాండ వేదిక, ప్రత్యక్ష కంచె (లైవ్ ఫెన్స్) గేటుతో బయో-ఫెన్సింగ్ గేట్, తాగునీటి సౌకర్యం, డ్రెయిన్లు నిర్మించనున్నారు. స్మశాన వాటికల అభివృద్ధి పనులలో నాణ్యత పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పురోగతిని ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగానికి నివేదించాలని ఎమ్మెల్యే ఏలూరి అధికారులను ఆదేశించారు.

**నిధుల వివరాలు ఇలా....**

బొబ్బేపల్లి బీసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.18.82 లక్షలు, బొల్లపల్లి ఓసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.1.71 లక్షలు,చిమ్మిరిబండ ఓసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.60 లక్షలు,దర్శి ఓసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.81 లక్షలు, దేగరముడి బీసీ కాలనీ స్మశానవాటిక అభివృద్ధి (1 పనులు) రూ.19.60 లక్షలు, దేగరముడి బీసీ కాలనీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.86 లక్షలు,ద్రోణదుల ఓసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.88 లక్షలు, బీసీ వడ్డెర స్మశానవాటిక అభివృద్ధి రూ.19.88 లక్షలు, బీసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.88 లక్షలు,జొన్నతాలి హిందూ స్మశానవాటిక అభివృద్ధి రూ.18.84 లక్షలు, కొనంకి ఓసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.88 లక్షలు,మార్టూరు బండి నాగేశ్వరావు కాలనీ స్మశానవాటిక అభివృద్ధి రూ.15.70 లక్షలు, మార్టూరు హిందూ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.75 లక్షలు, నాగరాజుపల్లి హిందూ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.56 లక్షలు, బీసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.57 లక్షలు, రాజుగారిపాలెం ఓసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.73 లక్షలు, రాజుపాలెం బీసీ స్మశానవాటిక అభివృద్ధి1 పని రూ.18.95 లక్షలు, 2 పని రూ.18.95 లక్షలు, వలపర్ల మర్రిచెట్టు బీసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.51లక్షలు, వలపర్ల చెరువుకట్ట వడియారాజులు బీసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.51 లక్షలు, వలపర్ల పంచాయతీ, ద్వారకాపాడు బీసీ స్మశానవాటిక అభివృద్ధిరూ.19.51 లక్షలు మంజూరయ్యాయి. అలాగే కారంచేడు గ్రామంలో ఓసీ, బీసీ స్మశానవాటిక అభివృద్ధి పనుల నిర్మాణానికి రూ.9.87 లక్షలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.



# సంక్షేమ హాస్టల్ తనిఖీ

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 5)
జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్ లక్ష్మానాయక్ సోమవారం రాత్రి మండలంలోని వైడీపాడులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్‌ను తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వన్ ఆఫీసర్ - వన్ ఇన్స్టిట్యూట్' కార్యక్రమంలో భాగంగా ఈ హాస్టల్‌ను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లోని సౌకర్యాలపై ఆరా తీశారు. హాస్టల్లో మొత్తం 120/120 విద్యార్థులు ఉన్నట్లు ఆయన తెలిపారు. హాస్టల్లోని సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందుతుండటం పై లక్ష్మానాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని ఆయన సూచించారు.






# గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై ఉక్కుపాదం

**గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించినా, విక్రయించిన, రవాణా చేసినా కఠిన చర్యలు**
**జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**
**ఒంగోలు రైల్వే స్టేషన్, రైళ్లలో పోలీసులు తనిఖీలు**
**రైలులో సుమారు 11 కిలోల గంజాయి స్వాధీనం ప్రకాశం పోలీస్‌లు**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)
గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు పర్యవేక్షణలో ఒంగోలు రైల్వే స్టేషన్ , పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్, ఎస్సైలు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ సిబ్బంది సమన్వయంతో పాల్గొని మాదకద్రవ్యాలను గుర్తించే జాగిలం 'రాక్సీ' సహాయంతో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రాంతాలను క్షణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల బ్యాగులు , ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా క్షణ్ణంగా తనిఖీ చేశారు. రైలు నెం.18189 ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్‌లో ఒంగోలు నుంచి కావలి వరకు పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో సుమారు 11 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. జి సాండిల్ కుమార్, తిరుప్పూర్, తమిళనాడు, బి మురుగన్, తిరుప్పూర్, తమిళనాడు, బ్లెస్సిన్, కట్టెప్పన గ్రామం, ఇడుక్కి జిల్లా, కేరళ రాష్ట్రం ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం దర్యాప్తు నిమిత్తం జిఆర్‌పి పోలీసులకు అప్పగించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, సీఐ మౌలా షరీఫ్, ఎస్ఐలు శివరామయ్య, సుదర్శన్, శ్రీరామ్, ఈగల్ టీం సిబ్బంది, డాగ్ హ్యాండ్లర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కాపురంలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా మీ కోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అర్జీల స్వీకరణ

**దివ్యాంగుడైన తంగిరాల రమేష్‌కు తగిన న్యాయం చేస్తానన్న జిల్లా కలెక్టర్**




(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 5)
తొలిసారిగా మార్కాపురం జిల్లాగా ఏర్పడడంతో కలెక్టర్ రాజాబాబు వివిధ సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలసమస్యల పరిష్కార దిశగామీకోసంకార్యక్రమాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి విస్తృత సమావేశాన్ని కలెక్టర్, కార్యాలయంలో సోమవారం ఉదయం ఏర్పాటుచేయడం జరిగింది. దీంతో జిల్లాలోని యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, తర్లుపాడు తదితర మండలాల నుండి అర్జిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తర్లుపాడు మండలంలోని మంగళకుంట గ్రామానికి చెందిన తంగిరాల రమేష్ అనే వికలాంగుడికి చాలా కాలం నుండి పింఛన్ రావడంలేదని, ఎన్ని సార్లు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కావడం లేదని కలెక్టర్‌కి తెలియపరచడం జరిగింది. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్, అతని యొక్క పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు దరఖాస్తును పరిశీలించడం జరిగింది. వికలాంగుడైన రమేష్‌కు పెన్షన్, మంజూరయ్యేందుకు తన వంతు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. పేదలైన తంగిరాల రమేష్, తల్లిదండ్రులు వారి కుమారుడికి పెన్షన్ మంజూరు చేసి మాలాంటి పేదకుటుంబాన్ని ఆదుకుంటానన్నందుకు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలపడం జరిగింది. సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమానికి జిల్లా స్థాయి నుండి అధిక సంఖ్యలో వివిధ సమస్యల పై అర్జీలు రావడం జరిగింది. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు కలెక్టర్ ఆధ్వర్యంలో భోజన వసతి, వివిధ సదుపాయాలు సమకూర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## డోర్ డెలివరి ప్రచార మాసోత్సవం 2025




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)
ప్రచార మాసోత్సవంలో భాగంగా 05.01.2026న ఒంగోలు డిపోమేనేజర్, ఎటిఎం కార్గో పాయింట్ నుండి బాపూజీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కష్టమర్లకు, వ్యాపారస్తులకు డోర్ డెలివరి ప్రచార నిమిత్తం కరపత్రాలను అందించారు. డోర్ డెలివరిపై అవగాహన కల్పించారు.

# చెరువు కట్టలు, రహదారుల వెంట విరివిగా మొక్కలు నాటించాలి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 5)



ఉపాధి హామీ పనులలో భాగంగా చెరువు కట్టలు, రహదారుల వెంట విరివిగా మొక్కలు నాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఉపాధి హామీ పథకం అభివృద్ధి పనుల అమలు తీరుపై అనుబంధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో సోమవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. చెరువు కట్టలపై ఖచ్చితంగా కొబ్బరి మొక్కలు నాటాలని కలెక్టర్ చెప్పారు. అధిక పోషకాలు, బహుళ ప్రయోజనాలున్న 23,599 మునగ మొక్కలను 95 ఎకరాలలో నాటించడం లక్ష్యంగా నిర్దేశించామన్నారు. కచ్చితంగా లక్ష్యలు చేరుకోవాలన్నారు. 541.69 ఎకరాలలో ఉద్యాన పంటలు వేయాలని లక్ష్యం కాగా, ప్రస్తుతం 387.49 ఎకరాలలోనే పంటల సాగయ్యాయన్నారు. మిగిలిన 154.2 ఎకరాలలో ఉద్యాన పంటలు సాగు త్వరగా పూర్తి చేయాలన్నారు. మరుగుదొడ్ల నుంచి వచ్చే మరుగునీరు భూమిలోకి పంపే గుంతలు, నీటి కుంటలు గ్రామాలలో 36,640 లక్ష్యం కాగా త్వరగా నిర్మించాలన్నారు. వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ యూనిట్లు విరివిగా నిర్మించాలన్నారు. జల శక్తి అభియాన్ కింద చేపట్టిన పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకుడు గుంతలు, మొక్కలు నాటడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిరుపేదలకు ఉపాధి చూపాలని ఆదేశించారు. కూలి పనుల గుర్తింపు, పనుల కేటాయింపులు వేగంగా చేయాలన్నారు. కూలి పనుల కేటాయింపులలో వేటపాలెం, నిజాంపట్నం మండలాలు 17.95 శాతమే పురోగతి ఉండడం ఏమిటని అధికారులను నిలదీశారు. లక్ష్యలను చేరుకోవాలని ఆదేశించారు. స్వర్ణాంధ్ర కేపిఐసి కార్యక్రమాలలో 50.47శాతమే వేమూరు మండలం, కొల్లూరులో 55 శాతమే పురోగతి సాధించడం ఏమిటని ప్రశ్నించారు. 453 గోకులాల షెడ్ ల నిర్మాణాలు లక్ష్యం కాగా, 310 గోకులాలు నిర్మించాలని మిగిలినవి త్వరగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద 12 భవనాలు నిర్మించాలని అధికారిక మంజూరు ఉత్తర్వులు వచ్చినప్పటికీ పనులలో పురోగతి లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. పంట కాల్వల వెంట సామాజిక వనాలు ఏర్పాటు చేయాలన్నారు. గృహ నిర్మాణాలకు 90 రోజుల పని దినాలు కచ్చితంగా కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను లబ్ధిదారులు త్వరగా పూర్తిచేసుకునేలా చైతన్య పరచాలని కలెక్టర్ తెలిపారు. నిర్దేశించిన లక్ష్యలు చేరుకునేలా గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. యద్దనపూడి, వేమూరు మండలాలలో గృహ నిర్మాణాలు పురోగతి కనిపించడం లేదని, వేగంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. గృహ నిర్మాణాలలో ఒక దశ నుంచి మరొక దశ కు వెళ్లేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మ, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ జెడి వేణుగోపాల్, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ సంక్రాంతి, వికసిత్ భారత్ జి రాంజీ గ్రామసభ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 5)

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం స్వచ్ఛ సంక్రాంతి వికసిత్ భారత్ జి రాంజీ పథకంపై గ్రామసభ గ్రామ సర్పంచ్ యం. నాగలక్ష్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి ఎంపీడీవో బి. సురేష్ మాట్లాడుతూ ఈ గ్రామ సభ యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఏపీ ప్రభుత్వం ఈ పథకం గురించి అవగాహన కల్పించడం. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. మొన్నటి వరకు ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పని దినాలకు అవకాశం ఉండగా ప్రస్తుతం దానిని 125 రోజులకు పెంచడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి సురేష్, ఏపీ డి ఓ బాబురావు, ఏపీవో ఎస్ కే అబ్దుల్లా, సెక్రటరీ వీరయ్య, టిఏ చెన్నయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హనుమంతాపురం గ్రామ పంచాయతీ సచివాలయంలో స్వచ్ఛ సంక్రాతి గ్రామ సభ

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 5)



మండలంలోని హనుమంతాపురం గ్రామ పంచాయతీ సచివాలయంలో స్వచ్ఛ సంక్రాతి గ్రామ సభ జరిగింది. గతంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఇక నుండి ఒక వికసిత్ భారత్ జి రాంజీ పథకంగా కేంద్ర ప్రభుత్వము పేరు మార్చడం జరిగింది. అలాగే పని దినాలను 100 రోజుల నుండి 125 రోజులు పెంచడం జరిగింది. వికసిత్ భారత్ జి రామ్ జి, 125 రోజుల గ్రామీణ ఉపాధికి మెరుగైన హామీ గ్రామ సభలో పాల్గొన్న మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, సానికొమ్ము తిరుపతిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ అహల్య, జిల్లా ఉపధ్యక్షులు చీకటి వెంకట సుబ్బయ్య, యూనిట్ ఇంచార్జ్ దేవిరెడ్డి రాజారాంరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈగలపాడులో కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 5)

మండలంలోని ఈగలపాడు గ్రామంలో ప్రభుత్వ రాజముద్రలతో కూడిన పాస్ పుస్తకముల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పొదిలి మండల తహసీల్దార్ ఎం వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈగలపాడు గ్రామానికి మొత్తం 530 పాస్ పుస్తకాలు వచ్చినట్లు తెలియజేశారు. గత ప్రభుత్వంలో పట్టాదారు పాస్ పుస్తకాలు, భూమి యాజమాన్యపు హక్కు పత్రాలు పాలకుల వ్యక్తుల ఫోటోలతో ముద్రించి రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ప్రభుత్వ రాజముద్రలతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహారావు ఈగల పాడు వీఆర్వో వెంకటరెడ్డి, ఈగలపాడు గ్రామ సర్పంచ్ చిన్నపరెడ్డి ఎర్రరెడ్డి, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు భోగిరెడ్డి కోటిరెడ్డి, టిడిపి కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వ్యవసాయ, వ్యవసాయేతర పంటలకు బ్యాంకుల నుంచి మంజూరు చేసే రుణాలు పెంచాలి





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 5)

వ్యవసాయ, వ్యవసాయేతర పంటలకు బ్యాంకుల నుంచి మంజూరు చేసే రుణాలు పెంచాలని జిల్లాస్థాయి కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. వ్యవసాయ, వ్యవసాయేతర పంటల ఖర్చులపై అంచనాల కమిటీ జిల్లాస్థాయి సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. రానున్న ఖరీఫ్, రబీ సీజన్లలో పంటలకు అయ్యే ఖర్చు, వాటి అంచనాల ఆధారంగా రుణాలు పెంచాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం పంట సాగు చేసే రైతులకు గతేడాదిలో ఒక ఎకరాకు రూ.46 వేల నుంచి రూ.52 వేల వరకు రుణాలు ఇస్తున్నామన్నారు. పంటల సాగుకు ఖర్చులు పెరిగినందున బ్యాంకుల నుంచి ఇస్తున్న రుణాలు చాలడం లేదని రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారన్నారు. వారి అభ్యర్థనల మేరకు జిల్లాస్థాయి కమిటీ పరిశీలించిన తదుపరి వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యకారులు, పశు పోషకులు, మేకలు, గొర్రెల పోషకులు తమ ఉపాధిని మెరుగుపరచుకోవడానికి ప్రస్తుతం ఇస్తున్న రుణాలకు 10 శాతం పెంచాలని చర్చించారు. 198 రకాలలో పంటల పెట్టుబడి రుణాలు పది శాతం పెంచాలని కమిటీ ఆమోదించిందన్నారు. బ్యాంకులు, సహకార సంఘాల సంస్థల నుంచి రుణం మంజూరు చేయడానికి పెంచాలని సూచించారు. పాడి గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్ళు పెంచడం ద్వారా ఆదాయం మరింత మెరుగుపడుతుందని విషయాలపై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని, రైతులకు పరోక్షంగా ఆదాయం మరింత వృద్ధి చెందుతుందన్నారు. పొగాకు పంటకు ప్రస్తుతం రూ.1.10 లక్ష రుణం ఇస్తుండగా 10 శాతం పెంపుదలతో రూ.1.20 లక్షల రుణం పొందే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కమిటీ తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలను రాష్ట్రస్థాయి కమిటీకి ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. తద్వారా రైతులకు మరింత మేలు జరగనుందన్నారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ పిడిసిసి బ్యాంకు సీఈవో ఫణి కుమార్, నాబార్డు డీఎం రవికుమార్, ఎల్డిఎం శివ కృష్ణ, వ్యవసాయ శాఖ ఇన్చార్జి జెడి అన్నపూర్ణ, పశుసంవర్ధకశాఖ జెడి వేణుగోపాల్, మత్స్యశాఖ డిడి గాలి దేముడు, కమిటీలోని బ్యాంకు అధికారులు, అనుబంధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 3వ ప్రపంచ తెలుగు మహా సభలో బండి అశోక్‌కు ఘన సత్కారం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 5)

గుంటూరులో అంగరంగ వైభోగంగా గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నెల 3, 4, 5న నిర్వహిస్తున్న 3వ ప్రపంచ తెలుగు మహా సభల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాడనా తెలుగు పాట వేదిక మీద రెండు పాటలను పాడి మెడల్, సర్టిఫికేట్‌ను ఆంధ్ర సారస్వత పరిషత్ సమన్వయ కర్త రెడ్డప్ప, రాజు, అమ్మ పండు చేతుల మీదుగా పొదిలి అశోక్ బండి అందుకున్నారు.

## జాతీయస్థాయి సెపక్తక్రా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు బ్రాంజ్ మెడల్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)

పంజాబ్ రాష్ట్రం పగవారులో జనవరి 1 నుండి 5 వరకు నిర్వహించిన 29వ జాతీయస్థాయి సెపక్తక్రా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు టీం ఈవెంట్‌లో బ్రాంజ్ మెడల్ సాధించింది. ఈ విజయవంతమైన ఆంధ్రప్రదేశ్ జట్టులో ప్రకాశం జిల్లా నుంచి నలుగురు బాలిక క్రీడాకారిణులు పాల్గొన్నారు. వారు మధులత, ప్రహర్షని, అఖిలాండేశ్వరి, హాసిని. వీరిలో మధులత ఆంధ్రప్రదేశ్ జట్టుకు ెప్టెన్‌గా వ్యవహరించి జట్టును విజయపథంలో నడిపించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన క్రీడాకారిణులను ప్రకాశం జిల్లా సెపక్తక్రా అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కృష్ణ సాయి, ప్రెసిడెంట్ యనమల సురేష్, సెక్రటరీ రవి ప్రసాద్, ట్రెజరర్ మధు, కోచ్ బి శ్రీనివాస్ హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ




(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 5)

ఉప్పలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ గుంటూరి ఏసోబు అధ్యక్షతన జరిగిన వికసిత్ జి రామ్ జి, స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఇక నుండి వికసిత్ జి రామ్ జి పథకంగా కేంద్ర ప్రభుత్వం పేరు మార్చటం జరిగిందన్నారు. అలాగే పని దినాలు 125 రోజులు పెంచటం జరిగిందన్నారు. నిరుద్యోగ భృతి ఇలాంటి ప్రయోజనాలు కల్పించటం జరిగిందన్నారు. గ్రామ ప్రజలందరు అవగాహన పెంచుకోవాలని సూచించారు. అలాగే మరొక అంశం అయిన స్వచ్ఛ సంక్రాంతి గురించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చెత్త రహిత గ్రామంగా భవిష్యత్తులో సదరు ఉప్పలపాడు గ్రామం ఉండే విధంగా ప్రజలందరూ మీ వంతు గ్రామ పంచాయతీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటూరి ఏసోబు, ఉప్పలపాడు సొసైటీ అధ్యక్షులు ఉలవా గోపి, సోమయ్య, రమణయ్య, పంచాయతీ అభివృద్ధి అధికారి శేషగిరి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, వెలుగు గ్రీన్ అంబసీడర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టండి
హాస్టళ్ళ వెల్ఫేర్ ఆఫీసర్లకు
జిల్లా సాంఘిక సంక్షమ అధికారి నిర్దేశం






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 5)

మార్కాపురం జిల్లాలోని సాంఘిక సంక్షమ వసతి గృహాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా సాంఘిక సంక్షమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మ నాయక్ ఆదేశించారు. సోమవారం మార్కాపురం ఎంపీడీఓ కార్యాలయంలో మార్కాపురం, బేస్తవారిపేట, గిద్దలూరు, కనిగిరి డివిజన్ల పరిధిలోని 44 వసతి గృహాల సంక్షమ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులకు ఇప్పటికే స్టడీ మెటీరియల్ పంపిణీ చేశామన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ శ్రేణిలో పాస్ కావాలని, ముఖ్యంగా ఏబీసీడీ గ్రేడింగ్‌లో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించి, వారిని ఉన్నత గ్రేడ్‌లకు తీసుకురావాలన్నారు.

**100 రోజుల ప్రణాళిక...**

పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికఃను పక్కాగా అమలు చేయాలన్నారు. విద్యార్థులకు తప్పనిసరిగా కాచి వడపోసిన మంచినీటినే అందించాలన్నారు. ప్రతి నెలా వైద్యులతో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వసతి గృహాల్లో ప్రతిరోజూ ముస్తాబు (పరిశుభ్రత) కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. మెనూ, వసతులు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ప్రభుత్వ భవనాల్లో పెండింగ్‌లో ఉన్న మరమ్మతు పనులను తక్షణమే పూర్తి చేయించాని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, మెనూ, సంక్షమం పట్ల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు పూర్తి బాధ్యతతో, అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎస్‌డబ్ల్యూఓ రామకృష్ణారెడ్డి, జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్జీలను సత్వరం పరిష్కరించేలా దృష్టి సారించాలి

ఇంచార్జి జాయింట్ కలెక్టర్ చిన ఓబులేసు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఆర్జీలను సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్ చిన ఓబులేసు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన (ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, కళావతి, విజయ జ్యోతి, మాధురిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఆర్జీలను సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో అర్జీదారులు వస్తారని, వచ్చిన అర్జీలను క్షణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. వచ్చిన అర్జీలపై సంబంధిత శాఖల జిల్లా అధికారి కచ్చితంగా పరిశీలన చేయాల్సిన అవసరం వుందన్నారు. ఈరోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 329 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కనిగిరి పట్టణంలో పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 5)

కనిగిరి పట్టణంలో పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. సోమవారం కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని గార్లపేట రోడ్డు, శివనగర్ కాలని, ఇందిరా కాలని, తదితర ప్రాంతాలను మున్సిపల్ కమీషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలకు పారిశుధ్యం, నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్య పనులపై సమగ్రంగా పరిశీలన చేశారు. కాలువలు శుభ్రం చేయబడుతున్నాయా, మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నారా అనే అంశాలను శానిటరీ ఇన్స్‌పెక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగుపడేలా శానిటరి సేక్రటరీలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వార్డులలో నెలకొన్న సమస్యలను ప్రజల నుండి తెలుసుకుని సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం తీగలగొండిలో గల అన్నా క్యాంటీన్‌ను సందర్శించి అక్కడి ఆహార నాణ్యత, పరిశుభ్రత, వసతుల నిర్వహణను పరిశీలించారు. పేదలకు తక్కువ ధరకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా అన్నా క్యాంటీన్ పనిచేయాలని సూచించారు. కమీషనర్ వెంట శానిటరి ఇన్స్‌పెక్టర్ నాయబ్ రసూల్, మునిసిపల్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్లు ఏకాగ్రతతో వాహనాలను నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు

జిల్లా రవాణా శాఖ అధికారి టి పరంధామరెడ్డి

(షణ్ముఖ వెలుగు, చీరాల, జనవరి 5)

డ్రైవర్లు ఏకాగ్రతతో వాహనాలను నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని జిల్లా రవాణాశాఖ అధికారి టి పరంధామ రెడ్డి తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా సోమవారం చీరాల లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి ప్రాంగణంలో లారీ, టాక్సీ డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా టి పరంధామరెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలకు ప్రధాన కారణం అతివేగమని, రోడ్డు కండిషన్ మరియు ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని పరిమిత స్పీడ్ తో వాహనాలను నడపాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు డ్రైవింగ్ లో ఏకాగ్రత అవసరమన్నారు. రహదారులపై వాహనాలను నిలుపవద్దని డ్రైవర్లను ఆయన కోరారు. ఈ సమావేశంలో చీరాల డిఎస్పీ మహమ్మద్ మొయిన్ మాట్లాడుతూ డ్రైవర్లు ప్రమాదాలలో మరణిస్తే ఆ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఈ విషయం దృష్టిలో ఉంచుకొని వాహనాలను జాగ్రతతో నడపాలని డ్రైవర్లను చూచించారు. నిద్ర మత్తు కూడా ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ డ్రైవర్లందరూ ఆరోగ్యం విషయంలో జాగ్రత వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే డ్రైవర్లు సురక్షతమైన డ్రైవింగ్ చెయ్యగలరని అన్నారు. డ్రైవర్లకు బిపి, షుగర్, ఐ చెకప్‌లను ఉచితంగా నిర్వహించడంతో పాటు, డ్రైవర్లకు ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి రామ కృష్ణ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి మురళి మోహన్, సెక్రటరీ వి చంద్రబాబు, చీరాల టాక్సీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ మోజెస్, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.





## నేడే జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)



స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని సంతనూతలపాడు నియోజక వర్గం చీమకుర్తి పట్టణంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణ శివారులోని లోకల్ హ్యాంగ్ అవుట్స్ వెనుక గల ప్రదేశంలో మైదానాన్ని ఏర్పాటు చేసి, జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఈ నెల 6న ప్రారంభించనున్నారు. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండో బహుమతి 50 వేల రూపాయలు, మూడో బహుమతి 25 వేల రూపాయలు ఇవ్వబడుతుంది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ,బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్మెన్ బహుమతులు ఇవ్వబడును. ఇప్పటికే జట్ల ఎంపిక జరిగాయని, ఆసక్తి గలవారు దిగువ ఫోన్ నెంబర్లు ను సంప్రదించాలని నిర్వాహకులు తెలియజేశారు. వై సురేష్ 9704112567, జి తిరుమల 8884344595, పి శ్రీను 9502988777, జి సుమంత్ 9603172235ను సంప్రదించాలని కోరారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
అద్దంకి వైద్య ఆరోగ్య శాఖకు మహర్దశ
రూ.10.94 కోట్లు మంజూరు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 5)

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో వైద్య సేవలను బలోపేతం చేసేందుకు భారీగా నిధులు మంజూరయ్యాయి. గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, మొత్తం రూ.10.94 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. నూతన భవనాల నిర్మాణానికి రూ.7.92 కోట్లు, నిలిచిపోయిన పాత భవనాల పూర్తికి రూ. 3.02 కోట్లు, మొత్తం రూ.10.94 కోట్లు, నూతన భవనాల నిర్మాణాలు మొత్తం 22 భవనాలకు రూ.7.92 కోట్లు నిధులు మంజురు చేసినట్లు తెలిపారు.

## గురు సన్నిధి.. జ్ఞాన పెన్నిధి చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)

ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కొన్ని ఆదర్శాలను లక్ష్యలను నిర్దేశించుకుని వాటి సాధనకు పట్టుదలతో కృషి చేయాలని చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య కోరారు. ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన, చిన్మయ మిషన్ సంయుక్త నిర్వహణలో శ్రీగిరి గో క్షత్ర భవన్ లో నిర్వహించిన బాలవిహార్ శిక్షణా కార్యక్రమంలో పవిత్ర చైతన్య పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు భగవద్గీత హనుమాన్ చాలీసా శ్లోకాలను అప్పగించడంతో పాటు గోవింద నామాలను పఠించారు. కథలతో అలరించారు. రామాయణ కథకు సంబంధించిన చిత్రాలకు రమ్యవర్ణాలను అద్ది తమ చిత్రకళా ప్రతిభను నిరూపించుకున్నారు, అంత్యాక్షరి పోటీతో పాటు తప్పు పదాలను సరిదిద్దే పోటీలో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ బాల విహార్ శిక్షణా తరగతులకు సంబంధించి విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నుండి చక్కటి ప్రోత్సాహం లభిస్తున్నదని తెలిపారు.





# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్‌కు 93 ఫిర్యాదులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను పోలీస్ అధికారులు స్వీకరించి వారితో మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు మరియు ఇతర సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ప్రజల విశ్వాసం పెంపొందించడమే కాకుండా బాధితులకు తక్షణ సహాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు సీఐ జి.మంగారావు, అద్దంకి రూరల్ సిఐ మల్లికార్జున్‌రావు, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బి బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# గ్రామీణ ప్రాంత ప్రజల అభ్యున్నతికి చట్టాలను సరళీకృతం చేసిన ప్రభుత్వం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 5)

గ్రామీణ ప్రాంత ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం పలు చట్టాలను సరళీకృతం చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీలలో గ్రామసభల నిర్వహణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈరోజు జిల్లాలోని 354 గ్రామపంచాయతీల యందు రెండు గ్రామ సభలు నిర్వహించడమైనదని ఆయన చెప్పారు. మొదటి గ్రామ సభలో వికసిత్ భారత్ ఉపాధి, జీవనోపాధి హామీ మిషన్ చట్టం, 2025 దేశంలోని గ్రామీణ కుటుంబాల కోసం తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ చట్టం కింద గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీని 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచారని ఇది ఒక కీలకమైన మార్పుగా ఆయన చెప్పారు. ఈ చట్టంలో నిరుద్యోగ భృతి హక్కును సరళతరం చేశారని ఆయన చెప్పారు. కూలీలకు చెల్లించే వేతనాలలో ఆలస్యం జరిగినట్లయితే ప్రతి ఆలస్యమైన రోజుకు పరిహారం కూడా వేతనంతో పాటు చెల్లిస్తారని, దీనితో పారదర్శకత పెరిగి కూలీలకు పూర్తి హక్కు లభిస్తుందని ఆయన చెప్పారు. గ్రామస్థాయిలో ప్రణాళికల తయారీలో గ్రామ ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని ఆయన చెప్పారు. నీటి భద్రత సంరక్షణకు సంబంధించిన పనులు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి పనులు, జీవనోపాధి మెరుగుదల పనులు, వాతావరణ మార్పులు ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదుర్కొనే పనులు ఈ నాలుగు కేటగిరి కలిసి అభివృద్ధి, సాధికారత, సమన్వయం, స్థిర జీవనోపాదులకు పునాది వేస్తాయని ఆయన చెప్పారు. ఈ చట్టం కింద గ్రామస్థాయిలో చేపట్టే అన్ని పనులను భారత్ గ్రామపంచాయతీ ప్రణాళిక లలో నమోదు చేస్తారని, దీనితో చేసిన పనులు తిరిగి చేయటం తగ్గి శాఖల మధ్య సమన్వయం మెరుగవుతుందని, అవినీతిని అరికట్టవచ్చని ఆయన తెలిపారు. ఈ చట్టం ద్వారా వ్యవసాయం కూలీల సమన్వయం, పరిపాలన వ్యాయ పరిమితి పెంపు, సమాచారం పొందే మార్గం, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కింద ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని పనులు పూర్తయింతవరకు కొనసాగుతాయని, ఏ పని కూడా నిలుపుదల లేకుండా ప్రణాళిక ప్రకారం పూర్తవుతాయని, ఈ చట్టా అమల్లోకి వచ్చిన తర్వాత కొత్త పనులు ఈ చట్టం కింద ప్రారంభమై గ్రామాభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని, లబ్ధిదారులు 125 రోజుల ఉపాధితో పాటు పెరిగిన వేతన రెట్ల ప్రయోజనం పొందుతారని జిల్లా కలెక్టర్ చెప్పారు. స్వచ్ఛ క్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీ 2026 కింద ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. గత నెల 26వ తేదీ నుండి ఈనెల 4వ తేదీ వరకు ప్రతిరోజు చెత్తకుప్పలను తొలగించి లెగిసి వ్యర్థాలు సహా అన్ని చెత్తకుప్పలను నాల్గవ తేదీ నాటికి పూర్తిగా తొలగించాలని అవసరమైన ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన శాస్త్రీయ విధానాలు, తడి పొడి వ్యర్థాల వేర్పాటు, బయో రెమిడీయేషన్, బయో మైనింగ్ మొదలైనవి అనుసరించవచ్చని, ఈ క్రమంలో స్వచ్ఛ క్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీలు 2026 ముఖ్య లక్షణంగా ఈ కార్యక్రమాలను ఈనెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీలలో వర్మి కంపోస్ట్ తయారీ ప్రక్రియ మొదలుపెట్టి వెంటనే వర్మి కంపోస్ట్ ప్రారంభించాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లు మరియు గ్రీన్ గార్డులకు రేడియం జ్యాట్లు సహా పి పి ఈ కిట్లను సరఫరా చేయాలన్నారు.

గ్రామాలలోని రహదారుల అంచుల్లో ఉన్న పశు పేద కుక్కలను తొలగించి పూర్తిగా శుభ్రం చేయాలని ఈ ప్రక్రియలో రైతులతో ఒప్పందం కుదుర్చుకొని ఎస్ డబ్ల్యూ పిసిలో తయారయ్యే వర్మి కంపోస్ట్ 50:50 నిష్పత్తిలో పంచుకునే విధంగా పశువుల పేడను వినియోగించవచ్చని ఆయన తెలిపారు. స్వామిత్వ మొదటి ఫేస్ నందు 202 రెవెన్యూ గ్రామాలు, రెండవ పేస్ నందు 28 రెవెన్యూ గ్రామాలలో గ్రౌండ్ ట్రూథింగ్, వెట్రిజేషన్, డ్రాఫ్ట్ ఆర్ఓఆర్, ఫైనల్ ఆర్ఓ ఆర్, ప్రాపర్టీ కార్డ్స్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీలో ఇంటి పనులు, పనేతర ఆదాయాలు కేవలం స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా వసూలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భీమవరం గ్రామ పంచాయతీలో వికసిత్ భారత్ జి రాంజీ గ్రామసభ






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 5)

మండల పరిధిలోని భీమవరం గ్రామపంచాయతీ నందు సోమవారం వికసిత్ భారత్ జి రాంజీ గ్రామసభ, స్వచ్ఛ సంక్రాంతి, స్వచ్ఛ గ్రామం మీద గ్రామసభ సర్పంచ్ మేడిది రాజమ్మ అధ్యక్షతనలో నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభకు గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పొదుపు గ్రూప్ సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామ నాయకులైనటువంటి గణపతిరాజు చలపతి రావు, కాకర్లపూడి వెంకట రామరాజు, మల్లవరపు కోటిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, హాజరయ్యారు.

# ఐటీడీఏ గురుకుల జూనియర్ కాలేజ్ హాస్టల్ నిర్మాణంకు భూమి పూజ చేసిన ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 5)

యర్రగొండపాలెం గురుకుల పాఠశాల వెనుక రూ.4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించే గురుకుల జూనియర్ కాలేజ్, హాస్టల్ నిర్మాణం కోసం యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి నాయకులతో కలిసి కాలేజ్ నిర్మాణ స్థలంలో శంకుస్థాపన చేశారు. అనంతరం నీటి బోరు కు టెంకాయలు కొట్టి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో గురుకుల కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్స్, అధికారులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, యర్రగొండపాలెం మండల అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రబి పంటలో యాజమాన్య పద్ధతులు పాటించాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 5)

చెన్నుపాడులో సోమవారం వ్యవసాయ అధికారి వి రాము ఆధ్వర్యంలో రబీ పంటలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సింగరాయకొండ వ్యవసాయ సంచాలకులు ఈ నిర్మల కుమారి మాట్లాడుతూ నేల ఆరోగ్యం, సంరక్షణ, సేంద్రీయ ఎరువుల వాడకం గురించి రైతులకు తగు సూచనలు తెలిపారు. రబీ సీజన్లో వేసిన ప్రతి పంటను సంబంధిత వ్యవసాయ సహాయకులు ద్వారా పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఒంగోలు వ్యవసాయ అధికారి వి శేషమ్మ మాట్లాడుతూ రబి పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు గురించి ప్రసన్న పత్రం, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం వరి, కంది, సెనగ పంటలలో మేలైన పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు షేక్ మస్తాన్ భాష, కవిత, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 5)

మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయం సోమవారం స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం నిర్వహించారు. భోగనంపాడు సచివాలయంలో ఎంపీడీవో డాక్టర్ బి సుజాత మాట్లాడుతూ ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అలాగే విబి జి రాంజీ గ్రామసభ కార్యక్రమం గురించి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి కుటుంబానికి పని దినాలు వంద నుంచి 125 పని దానాలు కల్పించ బడతాయని, జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరు పనికి వెళ్లాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి సత్య కుమార్, డిఎల్పిఓ కృష్ణమోహన్, పంచాయతీ డెవలప్మెంట్ అధికారి సుబ్రహ్మణ్యం, మండవ మురళీమోహన్, నల్లపోతు రమేష్బాబు, పంచాయతీ కార్యదర్శి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

అమానిగుడిపాడు గ్రామంలో
స్వచ్ఛ సంక్రాంతి జి- రామ్ జి గ్రామసభ
ప్రసంగిస్తున్న మండల కన్వీనర్ వెంగల్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 5)

పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు "స్వచ్ఛ సంక్రాంతి ఉ స్వచ్ఛ గ్రామ పంచాయతీలు 2026" కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎర్రగొండపాలెం మండలం పెద్ద గుడిపాడు గ్రామపంచాయతీలో సోమవారం స్వచ్ఛ సంక్రాంతి జి రామ్ జి గ్రామసభ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలను పూర్తిగా చెత్త రహిత గ్రామ పంచాయతీలుగా మార్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. అదేవిధంగా జి రామ్ జి గ్రామ ఉపాధి హామీ పథకం కింద ప్రజలు ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిసరాలు బాగుంటే మనం కూడా ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. చెత్త చెదరని దూరంగా ఉంటే వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, సర్పంచి టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# రిమ్స్ హాస్పిటల్‌లో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 5)

రిమ్స్ హాస్పిటల్‌లో మెరుగైనవైద్య సౌక ర్యాలు కల్పించడానికి చర్యలు తీసు కుంటామని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. సోమవారం స్థానిక రిమ్స్ హాస్పిటల్‌లో హాస్పిటల్ అభివృద్ధి సొసైటీ కమిటీ సమా వేశం జరిగింది. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిమ్స్ హాస్పిటల్ ఔట్ పేషంట్ల శాతం పెరి గిందని ప్రజలు హాస్పిటల్ కి వచ్చే వారికి నాణ్యమైన వైద్యసేవలు అందించాలని ఆయన చెప్పారు. రిమ్స్ హాస్పిటల్ లో పారిశుద్ధ్య కార్యక్ర మాలుముమ్మరంగా చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు.రిమ్స్ హాస్పిటల్ కు త్రాగు నీరుఅందించడానికి కొత్త పైప్ లైన్లు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలుతయా రు చేయాలనిఆయన అధికారులనుఆదే శించారు. రిమ్స్ హాస్పిటల్ లో ఉన్న ఆపరేషన్ థియేటర్లకు మరమ్మతులు చేపట్టి పూర్తిస్థాయిలో విని యోగంలోకి తీసుకు రావాలని ఆయన చెప్పారు. రిమ్స్ హాస్పటల్ డంపింగ్ యార్డ్ నుండి ప్రతిరోజు చెత్తను తరలించడానికి ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. రిమ్స్ హాస్పిటల్ లో ప్రాంగణంలోఉన్న అంతర్గత డ్రైనేజీలను పరిశుభ్రం చేయాలని అధికారులకు సూచించారు.రిమ్స్ వైద్య కళాశాల నర్సింగ్ విద్యార్థులకు ప్రభుత్వ మంజూరు చేసిన వసతి భవనాన్ని త్వరితగతి న పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రస్తుతం రిమ్స్ హాస్పిటల్ లో ఉన్న నర్సింగ్ విద్యార్థులకు హాస్టల్ వసతిని తాత్కాలికంగా మార్చడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలని ఆయన అధికారులకు చెప్పారు. రిమ్స్ హాస్పటల్లో వినియో గించని వెంటిలేటర్లను ఏరియా హాస్పిటల్స్ కు మరియు ప్రాథమిక ఆసుపత్రులకు తర లించాలని ఆయన చెప్పారు.వైద్య సిబ్బందికిశిక్షణ ఇచ్చి అవసరమైన చోటుకు సిబ్బందిని నియ మించాలని ఆయన చెప్పారు. కొత్తగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ బ్లాక్ లో రెండవ లెఫ్ట్ ను ఏర్పాటు చేయడా నికి నిధులు మంజూ రుచేస్తామని కలెక్టర్ చెప్పారు. రిమ్స్ హాస్పటల్లో పేషెంట్స్ అటెండెన్స్ షెడ్లను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు. పాత రిమ్స్ హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్న షాపులకు ప్రభుత్వ నిబంధన మేరకుఅద్దెలు, కరెంటు బిల్లులు వసూలు చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. రిమ్స్ హాస్పిటల్లో జరిపిన ఆర్థిక లావాదేవీలుపై ఆరునెలకు ఒకసారి ఆడిట్ చేయించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రిమ్స్ హాస్పిటల్ ప్రాంగణం లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. రిమ్స్ హాస్పటల్ జరుగు తున్న వైద్య సేవల పర్యవేక్షణతదిత అంశాల గురించి క్షుణ్ణంగా పరిశీలించ డానికి కమాన్ కంట్రోల్ రూమ్ కు నిఘా కెమెరాలుఅను సంధానంచేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ ను అభివృద్ధిచేయడానికి అన్నిరకాలచర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. రిమ్స్ హాస్పిటల్‌లో పారిశుద్ధకార్యక్రమాల పైదృష్టి పెట్టాలని ఆయనఅధికారులకు సూచించారు. రిమ్స్ హాస్పిటల్ లో నిర్మించి న క్రిటికల్ బ్లాక్‌ను త్వరలో ప్రారంభించ డానికి చర్యలు తీసు కుంటామని ఆయన చెప్పారు.ఈ సమావేశంలోరిమ్స్ ఆసుపత్రి సూపరిండెంట్ మాణిక్యరావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ యేసు పాదం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటేశ్వర్లు, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ కేశవ, డాక్టర్ శ్యామల, డాక్టర్ రాజ్ విమల్, తదితరులు పాల్గొన్నారు.

